# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 31, ఆగస్టు 2023 16 పేజీలు


## వ్యాపారాన్ని విస్తరింపజేసే ఆలోచనలు పెరగాలి




2వ పేజీలో...



## ప్రేమానురాగాలకు ప్రతీక..
# రక్షా బంధన్

2 లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అన్నా చెలెళ్లు, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగాలు తెలిపే పండుగ రక్షాబంధన్. ఒకప్పుడు రాఖీ పండుగను ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే వారు. క్రమేణా రాఖీ పండుగ సోదరీ సోదరుల అనురాగానికి ప్రతీకగా మారింది. జాతీయ పండుగలా దేశవ్యాప్తంగా రాఖీ పండుగను జరుపుకుంటున్నారు. సోదరులు క్షేమంగా ఉండాలని అక్కా చెల్లెళ్లు రాఖీ కట్టి ప్రేమ, ఆప్యాయతలను చాటుకుంటారు. ఇదే సందర్భంలో సోదరీమణులకు అండగా ఉంటామని అన్నదమ్ములు భరోసా ఇస్తారు. శ్రావణమాసంలో వచ్చేరక్షాబంధన్‌ను గురువారం జిల్లాలో నిర్వహించుకోనున్నారు.

కష్ట సుఖాలలో తోడుండే అన్నదమ్ములతో పాటు నేస్తాలను సోదరులుగా భావిస్తూ ఆడపడుచులు రాఖీలు కట్టే వేళైంది. గురువారం రాఖీ పండుగ కావడంతో 3, 4 రోజుల ముందు నుంచే దూర ప్రాంతాలలో ఉండే సోదరుల ఇళ్లకు వెళ్లడానికి సిద్దమైన ఆడపడుచులు రాఖీలు కొనుగోలు చేశారు. ఈసారి పండుగ కోసం విభిన్నమైన డిజైన్లలో రాఖీలు మార్కెట్‌లోకి వచ్చాయి.


## సింగరేణిలో
# చావు కేకలు

### కార్మికులకు రక్షణ కరువు

- చోద్యం చూస్తున్న అధికారులు
- డిజిఎంఎస్ వ్యవస్థపై సన్నగిల్లుతున్న నమ్మకం
- సమిదలవుతున్న కార్మికులు
- రాజకీయ ప్రమేయ ఫలితమంటున్న కార్మిక సంఘాలు

2 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థకు చెందిన బొగ్గు గనులలో ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. రామగుండం రీజియన్‌లోని బొగ్గు గనులలో ఈ ప్రమాదాల సంఖ్య విపరీతమవుతుంది. రక్షణ పాటించాల్సిన అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్యం విధానాల ఫలితంగానే ప్రమాదాలు పెరిగిపోతున్నాయన్న ఆరోపణలు విపరీతంగా ఉన్నాయి. ప్రమాదాలు నివారించడానికి శిక్షుతులైన అధికారుల పర్యవేక్షణలు సరిగా లేని కారణంగానే ప్రమాదాలు నివారించలేకపోతున్నారన్న





## వృద్ధుల సమస్యల పరిష్కారానికి
# చిత్తశుద్ధితో చర్యలు

2 లో..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వృద్ధుల సమస్యల పరిష్కారంకు 14567 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు
- తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై సీనియర్ సిటిజనల్ జిల్లా కమిటీ సమావేశం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వృద్ధులకు ఉన్న సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం అమలుపై నిర్వహించిన సీనియర్ సిటిజన్ జిల్లా కమిటీ సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు.

## ఎలిగేడులో విషాదం..
# గండెపోటుతో అన్న మృతి

### మృతదేహానికి రాఖీ కట్టిన సోదరి



2లో...

**ఎలిగేడు,ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలో విషాదం చోటుచేసుకుంది. గుండెపోటుతో ఆకస్మాత్తుగా మృతి చెందిన అన్న మృతదేహానికి సోదరి రాఖీ కట్టంది. మండలంలోని ధూళికట్టకు చెందన చౌదరి కనకయ్య అనే వ్యక్తి గుండెపోటుతో హఠాన్మరణం చెందాడు.

## పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
# సమీక్ష నిర్వహించిన కలెక్టర్

- సంస్థాగత ప్రసవాలను పెంపొందించేలా కృషి చేయాలి



16లో...




## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

(మొదటి పేజీ తరువాయి..)

### మార్కెట్‌లో రాఖీల సందడి..

ఈసారి మార్కెట్‌లో చిన్నారులకు స్పైడర్‌మ్యాన్, చోటా భీమ్, బెన్‌టెన్, డోరేమాన్, జెర్రీ హనుమాన్ వంటి వెరైటీ కారు ్టన్ల రాఖీలు, యువత కోసం ఫ్యాన్సీ స్టోన్స్ రాఖీలు లభిస్తున్నా ్న యి. జిల్లా కేంద్రంలో రాఖీల కోసం ప్రత్యేకమైన దుకాణాలు వెలిశాయి. పశ్చిమబెంగాల్, గుజరాత్, మహారాష్ట్రల నుంచి వివిధ రకాల రాఖీలను తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. చిరువ్యాపారులు తోపుడు బండ్లపై రాఖీలను పెట్టుకొని కార్మిక వాడలలో అమ్మకాలు సాగించారు. ఈసారి రుద్రాక్ష, స్టోన్ రాఖీలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. కుందన్‌ల మెరుపులు, జరీతోపాటు స్పంజ్‌తో తయారు చేసిన రాఖీలు మార్కెట్‌లోకి వచ్చాయి. పాతకాలంలో అతి పెద్దగా ఉండే రాఖీలు కట్టుకునేవారు. మళ్లీ ఆ ట్రెండ్ వచ్చింది. మార్కెట్‌లో రూ.50 నుండి రూ.100లు పెద్ద రాఖీలు వి క్రయిస్తున్నారు. చిన్న పిల్లల రాఖీలు రూ.10 నుంచి రూ.30వరకు స్టోన్ రాఖీలు రూ.25నుంచి రూ.300 వరకు లభిస్తున్నాయి. ఒక గ్రాము వెండితో తయారు చేసిన రాఖీలు కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి.

### వివిధ రాష్ట్రాలలో..

తెలంగాణ, ఆంధ్రలో రాఖీగా పిలిస్తే మహారాష్ట్ర, గోవా, గుజరాత్‌లలో నార ్యల్‌పూర్ణిమ, ఒరిస్సాలో బ్రహ్మపూర్ణిమ, ఉత్తరాఖండ్‌లో జనోపున్య, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, బీహార్‌లలో ఖజరీ పూర్ణిమగా పిలుస్తూ పండుగ జరుపుకుంటారు.

### జంధ్యాల పూర్ణిమ...

శ్రావణ పూర్ణిమనే జంధ్యాల పూర్ణిమ (నూలు పౌర్ణమి)గా జరుపుకుంటారు. యజ్ఞోపవేతాన్ని శ్రావణ పూర్ణిమ రోజు మార్చుకుంటారు. సంవత్సరం మధ్యలో మార్చుకోవలసిన అవసరం ఉన్నా శ్రావణ పూర్ణిమనాడు విధిగా నూతన ధారణ చేస్తారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా అక్కా చెల్లెళ్లు, అన్నదమ్ములకువారి క్షేమాన్ని కోరుతూ రక్షగా రాఖీ కట్టి పండుగను జరుపుకోవడానికి సిద్దమవుతున్నారు. శ్రావణ పూర్ణిమరోజు రక్ష కట్టేవారు కోరిన వరాలు పొందే పవిత్ర దినంగా జరుపుకుంటారు. ఇదే సందర్భంలో ఉపనయం అయిన బ్రాహ్మణ, వైశ్య, పద్మశాలీ ఇతర కులాలవారు యజ్ఞో పవీతాలను మార్చుకుంటారు.

## అన్నా చెల్లెల్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ

**మంథని - ప్రభాతవార్త:** భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం రాఖీ పౌర్ణమి పర్వదినం. శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజున సోదరి సోదరులకు రాఖీ కట్టడం శుభసూచకంగా భావిస్తారు. రాఖీ పండుగ ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి తిథి రోజున జరుపుకుంటారు. కాని ఈ సంవవత్సరం అధిక శ్రావణమాసం రావటం ఒక విశిష్టతగా చెప్పుకోవచ్చు. నిజ శ్రావణమాసంలో పౌర్ణమి రెండు రోజుల్లో రావటంతో ఆగస్టు 31వ తేదీన రాఖీ పౌర్ణమి జరుపుకోవాలని శాస్త్రాలు చెబుతున్నాయి.

**రక్షాబంధనం ఏలా ప్రారంభమైంది... :** పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది ఈ యుద్ధంలో ఓడిన దేవతల రాజు దేవేంద్రుదు నిర్వీర్యుడై అమరావతితో తలదాచుకుంటాడు. తన భర్త నిస్సాయతను గ్రహించిన దేవేంద్రుని సోదరి శశిదేవి పార్వతీ పరమేశ్వరులను లక్ష్మీనారాయణులను పూజించి రక్షను దేవేంద్రునికి కడుతుంది అనంతరం దేవతలందరు పూజించిన రక్షకు కూడ దేవేంద్రునికి కట్టడంతో యుద్ధంలో గెలిచి త్రిలోక ఆదిపత్యాని పొందుతాడు. ఆనాడు సోదరుని కోసం శశిదేవి ప్రారంభించిన రక్షాభంధనం నేడు రాఖీ పండుగగా పరిగణించబడుతుంది. ప్రకృతి పరిపుష్టి రక్షాంబంధన్ మన హిందూ పండుగల్లో ప్రకృతి శక్తుల పరిపుష్టి దేవతల అనుగ్రహం ఆద్యాత్మిక దృక్పథం ఆత్మీయ అనురాగాల అనుభందం సోదరి సోదరుల భాందవ్యానికి ఈ పండుగ ఒక చక్కని ఉదాహారణగా చెప్పుకోవచ్చు. శ్రావణ పూర్ణిమ రక్షాభంధనంకు ఒక ముఖ్యమైన విశిష్టత ఉంది. ఈ రోజున సోదరి సోదరులు ఆత్మీయత తోనికిసలాడుతుంది. ఇంటి ఆడపడుచును శ్రీ మహాలక్ష్మిగా పరాశక్తిగా భావించే సంస్కృతి మన హిందూ సంస్కృతి తల్లిదండ్రులు గతించినను అన్నదమ్ములు ఆత్మీయంగా మేమునీకు ఉన్నాం మా ఆప్యాయత అనుభందం నీకు ఎల్లప్పుడు ఉండా ఉంటాయి అని ధైర్యం ఇచ్చే సోదరి సోదరుల పండగనే ఈ రాఖీ పండుగ. ప్రస్తుతం ఎన్ని పాశ్చాత్య సంస్కృతులకు అలవాటు పడుతున్న ఈ రక్షాభందన్ కార్యక్రమాన్ని మాత్రం తూచా తప్పకుండా పాటిస్తుండటం విశేషం. ఈ రక్షాభందన్ కుటుంబ వ్యవస్థ బలహీనంగా ఏర్పడిన భరత భూమిలో బలీయంగా బాల్యం నుంచే తోబుట్టువుల తెలివిని బలపర్చి మహిళలకు పుట్టింటి అనుంభందాన్ని ధృడపరిచిన పండుగనే రాఖీ పండుగ రాఖీ పండుగ విశిష్టతను తెలియపర్చటానికి పురాణాల్లో అనేక కథలు చెప్పబడినవి.

## సింగరేణిలో చావు కేకలు

మొదటి పేజి తరువాయి..

**ప్రమాదాల రహితంగా ఉత్పత్తి సాధించాలి..:** భూగర్భ గనులు నుంచి ఉపరితలంపై కూడా బొగ్గు గనులు (అండర్ గ్రౌండ్-ఓపెన్‌కాస్ట్ గనులు) ద్వారా రోజుకు సింగరేణి సంస్థ ప్రతీ రోజు రెండు లక్షలకు పైగా బొగ్గు ఉత్పత్తి సాగిస్తున్నారు. సింగరేణి సంస్థలో ఉత్పత్తి సాధన కంటే రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఉత్పత్తి సాగిస్తున్నట్లు ఉన్నత అధికారులు తరుచూ ప్రకటిస్తూ ఉంటారు. ఆచరణలో మాత్రం ఈ అభిప్రాయాలు, ప్రాధాన్యతలు కనిపించవన్న ఆరోపణలు సీనియర్ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు బహిరంగంగా చెపుతారు. బొగ్గు గనులలో అది ఓపెన్ కాస్ట్ గని అయిన, అండర్ గ్రౌండ్ గని అయినా రక్షణకే అత్యంత ప్రాధాన్యతనిస్తారు. ప్రతి బొగ్గు గనికి రక్షణ అధికారులు ప్రత్యేకంగా ఉంటారు. సంబంధిత గనులలో ఈ అధికారులు పర్యవేక్షణలో ఉత్పత్తి సూచిస్తారు. సేఫ్టీ గైడ్ లైన్స్ ఆధారంగానే ఆ గని నడుస్తుంది. ఈ రక్షణ అధికారులు ఏ పద్ధతిలో నిర్వహిస్తున్నారు అనే అంశాలపై ఏరియాల వారీగా పై అధికారులు ఉంటారు. ఏదైనా చిన్న ప్రమాదం జరిగిన ఆ సంఘటనపై ముందు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పర్యవేక్షణ జరిపి సంబంధించిన డిజిఎంఎడి (డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్ సేఫ్టీ) కార్యాలయానికి సమాచారం విధిగా ఇవ్వాల్సి ఉంటుంది. గనిలో జరిగే ప్రమాద స్థాయిని బట్టి డిజిఎంఎస్ అధికారులు స్పందిస్తారు. ఉదాహరణకు అండర్ మైన్‌లలో ప్రమాదం జరిగి ఏదైనా ఫ్యాటల్ అయితే అప్పుడు ప్రమాదం జరిగిన స్థానంలో చుట్టూ పెన్సింగ్ వేసి, డిజిఎంఎస్ అధికారులు పర్యవేక్షణ జరిగే వరకు ఆ స్థలంలోకి మరొకరు పోకుండా జాగ్రత్త వహించాలి. ప్రమాదం సంఘటనపై అధికారుల పూర్తి స్థాయి విచారణ తరువాతనే ఆ గనిలో ఈ ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తి తీయాలి లేదా అని నిర్ణయం తీసుకొని అవసరమైన ఆదేశాలు జారీ చేస్తారు. ఒక ఏరియా పరిధిలో గని స్థాయిలో రక్షణాధికారి ఆ తరువాత ఏరియా సేఫ్టీ ఆఫీసర్, ఆ తరువాత జిఎం సేఫ్టీ ఇలా అన్ని స్థాయిలలో రక్షణ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి. వీరి పర్యవేక్షణతోపాటు సంబంధిత ఏరియా జనరల్ మేనేజర్ కూడా విధిగా ప్రతి పది హేను రోజులకు ఒకసారి ప్రతి గనిలో దిగి వర్కింగ్ స్థలాలను పర్యవేక్షణ చేస్తారు. ఈ పర్యవేక్షణ అంతా సేఫ్టీ సూత్రాలు చూడటానికి ప్రధానమని చెప్పవచ్చు. ఇవి పోను గనులలో డైరెక్టర్లు, డిడిఎంఎస్, డిజిఎంఎస్ తదితర అధికారుల పర్యటనలు ఇవి గాక ప్రతీ ఏడాది రక్షణ వారోత్స వాలు ఇలా సింగరేణి సంస్థలో రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. సింగరేణి సంస్థలో ఇంత ప్రాధాన్యత గత రక్షణ సూత్రాలను పాటించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు సీనియర్ కార్మికులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి అదుపులో పెట్టాల్సిన సదరు ఉన్నతాధికారులు, రక్షణ అధికారులపై తగిన క్రమ శిక్షణ చర్యలు, చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల సింగరేణిలో అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. రామగుండం ప్రాంతంలో గడిచిన నెల రోజుల కాలంలో ముఖ్యంగా ఓపెన్‌కాస్ట్ గనులలో అడ్రియాల ప్రాజెక్ట్, ఓసిపి 3, ఓసిపి 1లలో దాదాపు



అంతటా అధికారుల నిర్లక్ష్యం వల్ల ముగ్గురు కార్మికులు మృతి చెందారు. తాజాగా ఒకటవ ఇంక్లయిన్ గనిలో ఒక కార్మికుడు తీవ్ర గాయాల పాలై కుడి కాలు విరిగింది. ఇలాంటి ప్రమాదాలకు సంస్థాగతంగా ఏ అధికారులపై ఏ విధమైన చర్యలు తీసుకున్నారు అనే ప్రశ్నలకు సమాధానం ఏమీ రాదు.

**ప్రమాదాలు జరిగినప్పుడు కార్మిక సంఘాలు స్పందిస్తాయి...** ఏదైనా బొగ్గు గనిలో ప్రమాదం జరిగి ఒక కార్మికుడు మృతి చెందితే అప్పటికప్పుడు ఓపెన్ కాస్ట్ కాంట్రాక్టర్లతో చర్చలు జరిపి సంబంధిత కార్మిక కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుంది. మరో ప్రమాదం జరిగి మరో ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకునే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉంటాయని పలువురు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

### పెరిగిన రాజకీయ జోక్యం ప్రధాన కారణం

**- ప్రమాదాలపై విచారణ జరిపించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

సింగరేణిలో ప్రమాదాలు జరిగినప్పుడు బాధ్యత కలిగిన అధికారులు ఇంతకు ముందు భయపడేవారు. ప్రమాదాలని పసిగట్టి భద్రత చర్యలు తీసుకునే వారు. ఇప్పుడు సింగరేణిలో రాజకీయ ప్రాబల్యం విపరీతంగా పెరిగింది. స్వయం ప్రతిపత్తి గల సంస్థలో రాజకీయ నాయకుల పాబల్యం పెరిగిన కారణంగా నిజాయితీ కలిగిన అధికారులు ఆత్మస్థైర్యం కోల్పోయిన ఉదంతాలు కనిపిస్తాయి. సమర్థవంతంగా పని చేసే అధికారులను ఉన్నతాధికారులు స్వచ్ఛందంగా బదిలీ చేసే పరిస్థితులు పోయాయి. రాజకీయ నాయకుల ఒత్తిడితో సమర్థవంతంగా విధులు నిర్వహించడంలో సామర్థ్యం లేకున్న పైరవీ, పలుకుబడి కలిగిన వారికి అందమైన ప్లేస్‌మెంట్‌లు జరుగుతున్నాయి. ఫలితంగా అమాయక కార్మికులు ప్రమాదాలకు గురై వారి బంగారు జీవితాలను బలితీస్తున్నారు. ఇటీవల కాలంలో ఓసిపి 1, 3, జిడికె 1వ ఇంక్లయిన్ ఈ ప్రమాదాల పట్ల సమగ్రంగా విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నాయకులు వేరువేరుగా తమ డిమాండ్లను చేశారు.









## వృద్ధుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో చర్యలు

మొదటి పేజి తరువాయి..

ఈ సమావేశంలో వృద్ధులు తమ సమస్యలను తెలియజేశారు. ఆర్టీసీ బస్సులలో వృద్ధులకు రాయితీ కల్పించాలని, వృద్ధులకు కొన్ని సీట్లు కేటాయించాలని, ఆసుపత్రిలో వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో ప్రత్యేక డేకేర్ సెంటర్, వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల, వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం, నియమావళి కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వృద్ధులను పిల్లలు సరిగా చూసుకోని పక్షంలో రెవెన్యూ డివిజన్ అధికారికి దరఖాస్తు అందిస్తే నిర్దేశిత సమయంలో హియరింగ్ ఏర్పాటు చేసి ఆర్డర్ పాస్ చేసే విధంగా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. వృద్ధుల కోసం ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక కౌంటర్లు, ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమాధికారి కార్యాలయంలో వృద్ధుల కోసం ఏర్పాటు చేసే హెల్ప్ డెస్క్‌లో వృద్ధులు వారి దరఖాస్తులు అందిస్తే పరిష్కారం అయ్యేదిశగా డెస్క్ పనిచేస్తుందని తెలిపారు. జిల్లా పరిధిలోని ఆర్టీసీ బస్సులలో వృద్ధులకు సీట్లు కేటాయించి దిశగా డిపో మేనేజర్ల ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయితీ కల్పన ప్రభుత్వ పాలసీ అంశమని, దానిపై ప్రభుత్వానికి లేఖ పంపుతామని తెలిపారు. రాబోయే ఎన్నికలలో భాగస్వామి అయ్యేందుకు వృద్ధులంతా ఓటరు జాబితాలో తమ పేర్లను చెక్ చేసుకోవాలని సూచించారు. వృద్ధుల సమస్యల పరిష్కారంకు 14567 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరంసమావేశంలో పాల్గొన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ కూడా మాట్లాడారు. సమావేశంలో జిల్లా సంక్షేమ, స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రోఫ్ఖాన్, సీనియర్ సిటిజన్ గోదావరిఖని అసోసియేషన్ ప్రెసిడెంట్ పిటి.స్వామి, కల్పవర్ల సమాజ అవగాహన సేవా నిర్వాహకులు నూనె రాజేశం, తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జీవన్ రాజు, రిటైర్డ్ టీచర్ ఎ.సుందరి, రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ కావేరి రాజగోపాల్, తదితరులున్నారు.

## వ్యాపారాన్ని విస్తరింపజేసే ఆలోచనలు పెరగాలి

మొదటి పేజి తరువాయి..



**కరీంనగర్, ప్రభాతవార్త:** స్వయం సహాయక సంఘాల మహిళలు నూతన వ్యాపారాలను ప్రారంభించడం మాత్రమే కాకుండా ఆ వ్యాపారాలను విస్తరింపజేసే ఆలోచనలు కూడా పెరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. బుధవారం కరీంనగర్‌లోని స్వశక్తి కళాశాలలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో సెర్ప్ సంఘాలు వి హబ్ సహకారంతో కొత్త సంస్థల ఏర్పాటు చేసేలా ఏపిఎం, సిసిలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఒకే విధమైన వ్యాపారాన్ని వివిధ ప్రదేశాలలో నిర్వహించే స్వయం సహాయక సంఘాలను ఏకం చేసి మరో పెద్ద యూనిట్‌గా మార్చి కరీంనగర్ బ్రాండ్‌గా గుర్తింపును తీసుకురావాలని అన్నారు. ఒక చోట చిన్నగా వ్యాపారాన్ని ప్రారంభించి ప్రజలను ఆకట్టుకునేలా వ్యాపారాలను విస్తరింపజేస్తున్న కేఎఫ్‌సి చికెన్, రిలయన్స్ మొబైల్‌లను ఉదాహరణగా చూపిస్తూ ఆ విధంగా ప్రజలను ఆకర్షిస్తూ ప్రస్తుత మార్కెట్‌కు అనుగుణంగా వ్యాపారాలు, ఉత్పత్తులను కరీంనగర్ జిల్లాలో జరిపేలా ఆలోచనలు పెరగాలన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గి ఉత్పాదకతను పెంచడం ద్వారా లాభం చేకూరే ఎకనామిక్ స్కేల్‌ను అనుసరించాలని, వ్యాపారాన్ని కేవలం డబ్బు ప్రామాణికంగానే కాకుండా కొనుగోలు దారులకు ఖచ్చితమైన ఉత్పాదనలు అందించేలా ఉండాలన్నారు. దినదినాభివృద్ధి జరిగి ఉత్పత్తి దారుల నుండి సరుకులను అందించే దిగుమతి దారులుగా కూడా ఎదిగి పెద్ద యూనిట్‌గా విస్తరింపజేసేలా చర్యలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత, ఎల్డిఎం ఆంజనేయులు, విహబ్ ప్రతినిధులు, ఎపిఎంలు, సిసి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలిగేడులో విషాదం..
# గండెపోటుతో అన్న మృతి

మొదటి పేజి తరువాయి..

దీంతో అన్నకు రాఖీ కట్టేందుకు వచ్చిన అతడి సోదరి గౌరమ్మ పుట్టెడు దు:ఖంలో మునిగిపోయింది. అప్పటిదాకా సంతోషంగా ఉన్న సోదరుడు ఒక్కసారిగా విగతజీవిగా మారడంతో గుండెలవిసేలా రోదించింది. తీవ్ర దు:ఖంతోనే కనకయ్య మృతదేహానికి రాఖీ కట్టింది. సోదరి అనురాగాన్ని చూసి గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.



# వీడిన హత్య కేసు మిస్టరీ

**-పాత కక్షలతోనే కన్నం సతీష్ హత్య**

**-ఏడుగురు నిందితుల అరెస్ట్**

**-మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :




మెట్‌పల్లి పట్టణంలో సంచలనం రేపిన దళిత యువకుడు కన్నం సతీష్ హత్య కేసులో నిందితులను పట్టుకుని రిమాండ్‌కి తరలించి, నిందితుల వద్ద నుండి ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు, ఏడు సెల్‌ఫోన్స్, హత్యకు ఉపయోగించిన కర్రలను స్వాధీనం చేసుకున్నట్లు మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మెట్‌పల్లి డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి రవీంధర్‌రెడ్డి మాట్లాడుతూ మృతుని తండ్రి కన్నం రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హంతకుల కోసం వెతుకుతున్న క్రమంలో మంగళవారం ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేటలో ఉన్నారాన్న సమాచారంతో హంతకులను అదుపులోకి తీసుకుని విచారించమన్నారు. ఈ హత్యలో ప్రత్యక్ష, పరోక్ష పాత్రకల్గిన ఏడుగురు నిందితులను ఎ1 జక్కని రాజేష్(27), ఎ2 పాతర్ల నవీన్(27), ఎ3 నారవేని రమేష్(27), ఎ4 తాటికొండ రామకృష్ణ(27), ఎ5 గుండు గోపాల్ (33), ఎ6 చింతకింది హరీష్(25), ఎ7 మిట్టపల్లి రాంమోహన్(33)లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించిన డిఎస్పి ఆగషు 20తేదిన రాత్రి 10,11గం.ల సమయంలో హంతకుడు సతీష్, తన మిత్రుడు తంగళపల్లి నిఖిల్‌తో కలిసి స్థానిక బార్ వద్దకు మద్యం తాగడానికి వెళ్ళగా అప ్పటికే అక్కడం మద్యం తాగుతూ ఉన్న హంతకులలో ఒకరితో హతుడు సతీష్‌కి మధ్య పాత కక్షలున్నాయని... హతుడుసతీష్ 2015లో హంతకుడు రాజేష్‌ను కొట్టగా అప్పుడు పోలీస్ స్టేషన్‌లో హతునిపై కేసు నమోదు నమోదైందని, ఇద్దరి మధ్య 2020 సంవత్సరంలో రాజీ కుదిరిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకున్న హతుల్లో ఒకరైనా జక్కం రాజేష్ సుమారు 11.50గం.ల సమయంలో హతుడు సతీష్‌ని మాట్లాడుకుందామని బార్ పక్కనున్న సందులోకి తీసుకెళ్ళి మాట్లాడుతున్న సమయంలో ఇద్దరి మధ్య మాటమాట పెరిగి గొడవ జరిగిందని దీంతో రాజేష్ సతీష్‌ను కర్రతో కొట్టాడని ఈ క్రమంలో మృతుడు సతీస్ కూడా రాజేష్‌ను కొట్టాడాని వెంటనే అక్కడే ఉన్న రాజేష్ మిత్రులు పాతర్ల నవీన్, నారవేణి రమేష్‌లు సతీష్‌పై దాడి చేశారాన్నారు. రాజేష్, నవీన్ కట్టెలతో కొట్టగా, రమేష్ ఇటుకతో కొట్టాడాని దీంతో సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడాని తెలిపారు. ఈ విషయం తెలిపిన హంతకుల మిత్రులు తాటికొండ రామకృష్ణ, గుండు గోపాల్, చింతకింది హరీష్, మిట్టపల్లి రామ్మోహన్‌లు నిందితులు పారిపోవడానికి ఆర్థిక సాయం చేశారాని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయణ, ఎస్సై శ్యాంరాజ్ , నవీన్, ఉమాసాగర్‌లు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## వీడని దీప్తి డెత్ మిస్టరీ..!

**-తమ్ముడికి వాయిస్ మెసేజ్ పంపిన చందన**

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో మంగళ వారం స్థానిక భీమునిదుబ్బలోని బంక శ్రీనివాస్‌రెడ్డి పెద్ద కుమార్తె బంక దీప్తి (24)డెత్ మిస్టరీ ఇంకా వీడలేదు. అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్న సమయంలో దీప్తి మృతి చెందిన తర్వాత ఇంట్లో నుండి వెళ్లి పోయిన దీప్తి చెల్లి బంక చందన తన తమ్ముడు బంక సాయికి వాయిస్ మెసేజ్‌లు పంపింది. చందన పంపిణీ వాయిస్ మెసేజ్‌లో సాయి నేను చందనను.. అక్కను నేను చంపలేదు. దీప్తి నేను ఇద్దరం కలిసి మద్యం సేవిద్దామని అనుకోగా, తన ఫ్రెండ్ చేత మద ్యం తెప్పించానని, నేను తాగలేదని, అక్కనే మద్యం తాగింది. అక్క తన బాయి ఫ్రెండ్స్‌ను పిలుస్తానంటే నేను ఒప్పు కోలేదని, ఒత్తిడి చేయడంతో ఒప్పుకున్నానని తెలిపింది. తాను ఇంట్లో నుండి వెళ్లిపోదామని అనుకున్నది నిజమే కానీ అక్కకు చెప్పి వెళ్లిపోదామని అనుకున్నా.. కానీ అక్క అప్పటికే ఆఫ్ బాటిల్ తాగికి సోఫాలో పడుకుంది. రెండు సార్లు లేపినప్పటికీ లేవకపోవడంతో ఇదే అదునుగా ఇంట్లో నుండి వెళ్లిపోయాను. అసలు నేను అక్కను ఎందుకు చంపుతా, నేను చంపలేదు నన్ను నమ్ము తమ్ముడు అంటూ వాయిస్ మేసేజ్ ద్వారా తెలిపింది.

### దీప్తి కేసులో దర్యాప్తు ముమ్మరం చేశాం : సీఐ ప్రవీణ్‌కుమార్

దీప్తి మృతి విషయంతో మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేశామని, త్వరలోనే మృతికి కారణాలు తెలియజేస్తామని కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. దీప్తిది హత్య, ఆత్మహత్య అనే కోణంలో విచారణ చేస్తున్నామన్నారు. దీప్తి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించామని రిపోర్టు ఆధారంగా దీప్తి ఏ విధంగా మృతి చెందిందనే విషయాన్ని వెల్లడిస్తామన్నారు. దీప్తి మృతి చెందిన విషయంలో తన చెల్లి చందన ఇంట్లో నుండి వెళ్లే క్రమంలో స్థానిక బస్టాండ్‌లో లభించిన ఫుటేట్ సోషల్ మీడియా, పలు ఛానళ్లలో ప్రసారం కాగా ఆ ఫుటేజ్‌లో ఉన్నది చందన కాదన్నారు.

### చందనను పట్టుకునేందుకు ప్రయత్నాలు

దీప్తి మృతి చెందిన సమయంలో ఇంట్లో నుండి వెళ్లిపోయిన దీప్తి చెల్లి చందనను పట్టుకునేందుకు పోలీసులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. చందన ఫోన్ ఆధారంగా హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించగా, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు మూడు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నట్లు సమాచారం..? చందన ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు సుమారు 2లక్షల డబ్బుతో పాటూ విలువైన బంగారు అభరణాలు తీసుకువెళ్లినట్లు తెలుస్తుంది..?

### మద్యం మత్తులోనే ఘటన..?

ఇద్దరు అక్కచెల్లెల్లు మద్యం సేవిద్దామనుకోవడం.. ఆ మద్యం మత్తులో అక్క మృతి చెందడం, చెల్లి వేరే వ్యక్తితో పరారు కావడం విస్మయానికి గురి చేస్తుంది. ఒకే కడుపులో పుట్టిన ఆడపిల్లలిద్దరు చేసిన పనులకు కన్నతల్లిదండ్రులు తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్నారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న ఇద్దరు ఆడపిల్లల్లో ఒకరు మరణించడం, మరొకరు ఇంట్లో నుండి పారిపోవడంతో ఆ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. కన్నతల్లిదండ్రులకు పిల్లలిద్దరు తమకు ఉన్న బాధ చెప్పుకొని ఒప్పించుకుంటే ఇలాంటి ఘటన జరిగి ఉండేది కాదని వాపోతున్నారు.

## పాడి రైతుల ధర్నా రాస్తారోకో

**ప్రొత్సాహక డబ్బులు చెల్లించాలని రోడ్డుపై బైఠాయింపు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పాడి రైతులకు చెల్లించాల్సిన ప్రొత్సాహక డబ్బులు చెల్లించాలని కోరుతూ పాడి రైతులు రోడ్డెక్కారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ మండల కేంద్రంలోని కరీంనగర్ డైరీ పాలకేంద్ర పాడి రైతులు బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ధర్నా-రాస్తారోకో నిర్వహించారు. అమరవీరుల స్థూపం ప్రధాన రహదారిపై బైఠాయించారు. పాడి రైతులకు లీటర్‌కు నాల్గు రూపాయలు ప్రొత్సాహకంగా చెల్లిస్తానని ముఖ్యమంత్రి కెసిఆర్ 2018లో ప్రకటించి కేవలం 18 నెలల డబ్బులు మాత్రమే చెల్లించారని, మిగతా డబ్బులు నేటివరకు చెల్లించలేదని పలువురు రైతులు మండిపడ్డారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లకు వ్యతీరేకంగా నినాదాలు చేశారు. రైతులకు చెల్లించాల్సిన ప్రొత్సాహక డబ్బులు చెల్లించాలని పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని వారి తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. న్యాయం జరిగేంతవరకు ఇక్కడి నుండి కదిలేది లేదని రైతులు రోడ్డుపై భీష్మించికూర్చున్నారు. కలెక్టర్ వచ్చి రైతుల పట్ల హామి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాడి రైతుల విషయమై స్థానిక ఎస్సై మహేష్ తహసీల్దార్ భూపతికి సమాచారమందించారు. పాడి రైతుల సమస్యలు అధికారులకు వివరించి న్యాయం జరిగేలా చూస్తానని తహసీల్దార్ హామి ఇవ్వడంతో రైతులు శాంతించి ఆందోళనను విరమించారు. పాడి రైతుల ధర్నా-రాస్తారోకోలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం రైతులు తరలివెళ్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఇట్టీ కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షులు కోటయ్యగారి రాజేందర్‌రెడ్డి, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, ముత్యాల రాజిరెడ్డి, సంజీవరెడ్డి, గంధ్యాడపు శంకర్, నల్ల రాజకుమార్, పత్తి స్వామిరాజ్, రమేష్, గోగు రాములు, బండి రాజిరెడ్డిలతో పాటు పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపేట దేవస్థానం కమిటీ అధ్యక్షులుగా మణిదీప్‌రెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం మల్లారెడ్డపేట ప్రతీష్టాత్మక శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా బిచ్చాల మణిదీప్‌రెడ్డి ఎన్నికయ్యారు. గ్రామంలోని అన్ని కుల సంఘాల ప్రతినిధులు బుధవారం సమావేశమయి ఓటింగ్ పద్దతిలో ఎన్నిక నిర్వహించారు. ఓటింగ్‌లో అధ్యక్షులుగా మణి దీప్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొం దారు. వైస్ ఛైర్మన్‌గా అనుప వెంకటేష్, కోశాధికారిగా చీకోటి మహేష్, కార్యదర్శిగా చంద్రంలు ఎన్నిక య్యారు. దేవస్థానం ఛైర్మన్‌గా ఎన్నికయిన మణిదీప్‌రెడ్డితో పాటు కార్యవర్గాన్ని గ్రామ సర్పంచ్ చెట్టి మహేశ్వరి, ఎంపీటీసీ కముటం రాజేందర్ లతో పాటు పలు యువజన సంఘాలు ఈ సందర్భంగా వారిని అభినందించారు.

## సిఎంను విమర్శించే స్థాయి నీదా

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి మతి భ్రమించింది**

**- 28వ డివిజన్ కార్పొరేటర్ పులేందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



దళిత ద్రోహి అని సిఎం కెసిఆర్‌ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించడాన్ని 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ తీవ్రంగా ఖండించారు. సిఎంను విమర్శించే స్థాయి నీదా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ స్థానిక ప్రధాన చౌరస్తాలో బుధవారం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పులేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పబ్బం గడుపు కోవడం కోసం సబ్బండ వర్గాల ఆశాజ్యోతి సిఎం కెసిఆర్‌ను విమర్శించడం సరైంది కాదని, జీవన్ రెడ్డికి సిఎం కెసిఆర్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. తెలంగాణలోని యావత్ దళిత జాతి దేవుడిగా కొలిచే సిఎంకెసిఆర్‌ను దళిత ద్రోహి అని విమర్శించే ముందు ఒకసారి నీ స్థాయిని ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు కొండ సురేష్, జక్కుల ప్రేమ్ కుమార్, సాయిల రవి కుమార్, మునీర్, పల్లె సమ్మయ్య, మేకల శ్రీనివాస్, సిరికొండ రమేష్, ముల్కల రవి, పల్లె ప్రశాంత్, రవితేజ, కృష్ణ, సుమంత్, సాయి తేజ, గగన్ కుమార్, వెంకటేష్, కొమ్ము ప్రసాద్, మైస రమేష్, సతీష్, అఖిల్, అరుణ్, బన్నీ, రాకేష్, మనోహర్ తదితరులున్నారు.

## ఉరి వేసుకుని వృద్ధుడు మృతి

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామానికి చెందిన మారం రాయమల్లు 75 మంగళవారం రాత్రి ఇంటి దూలానికి ఉరివేసుకొని మృతి చెందినట్లు జూలపల్లి పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం మృతుడు కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడు తున్నాడని ఆసుపత్రిలో చూపించిన ప్రయోజనం లేకపోవడంతో ఇటీవలనే అతని భార్య మృతి చెందడంతో మనస్థాపం చెంది ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతిని బంధువు స్వామి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి భూమిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని వెటర్నరీ కళాశాల ముందు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ వైద్యులు కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరితో పాటూ రోగులందరికీ మంచి వైద్య సేవలందించాలన్నారు. ప్రతి ఒక్క వైద్యుడు రోగి ప్రాణాలను కాపాడేందుకే ప్రయత్నిస్తారే తప్పా చంపాలని చూడరన్నారు. రోగి ఆర్యోగ స్థితి బాగోలేక చనిపోవడంతో ఆసప్రతిపై, వైద్యులపై దాడులు చేయడాన్ని మానుకోవాలన్నారు. ఐఎంఏ భవన నిర్మాణానికి రూ. 10లక్షల నిధులు కేటాయిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం



లావణ్యఅనీల్, ఐఎంఏ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ అనూప్‌రావు, కోరుట్ల ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు రేగొండ రాజేశ్, జగదీశ్వర్, కోశాధికారి అన్వేస్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు బిఎన్.రావు, డిఎంహెచ్ఓ పుప్పాల శ్రీధర్, వైద్యులు ప్రభాకర్, దిలీప్‌రావు, మహదేవ్, అశోక్‌బాబు శంకర్, రమేష్, మనోజ్, నరేష్, రాజేష్, రంగనాథ్, సంతోష్, స్వేతి అనూప్, శ్రీలత, అనురాధ జగదీశ్వర్, ప్రియాకం, శృతి, అనురాధ, జ్యోత్స్న, గీత, విజయశ్రీ, మధుశ్రీ, రాజేందర్, సాజిద్, అనురాగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి..మరింతా అభివృద్ధి చేసి చూపిస్తా

**- మీ బిడ్డాగా వస్తున్న,ఆవకాశం ఇవ్వండి**

**-తన సొంత గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ**

కోనరావుపేట,ప్రభాతవార్త

వేములవాడ నియోజకవర్గాన్ని మరింతా అభివృద్ధి చేసుకునేందుకు ఆశీర్వదించి,ఒక్కసారి శాసన సభకు పంపించండనీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మినరసింహారావు కోరారు. బుధవారం కోనరావుపేట మండలం సొంత గ్రామమైనా మల్కపేటలో స్వాగత కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడారు. ఈ ప్రాంత బిడ్డగా మీ ముందుకు వస్తున్నా ఒక్కసారి ఆవకాశం ఇచ్చి చూడండి, జీవితా కాలంగా రుణపడి ఉంటానని అన్నారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశారని, మరింతా అభివృద్ధి చేసుకునేందుకు తనను ఆశీర్వదించాలనీ ఆయన కోరారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకవెళ్లె బాధ్యతమ తమ అందరి పై ఉందన్నారు. త్వరలో ప్రారంభించుకునే మల్కపేట రిజర్వాయర్‌తో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా నిలుస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిపించుకోని మూడో సారి సీఎంగా కేసీఆర్‌ను పీఠాన్ని ఎక్కించేలా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలన్నారు. మంత్రి కేటీఆర్ సహకారంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలోనే రాష్ట్రంలో ఇతర ప్రాంతాలతో పోటీ పడేలా చేస్తానన్నారు. అనంతరం స్థానికులు లక్ష్మినరసింహారావును శాలువాలతో, పూలమాలతో ఘనంగా



సన్మానించారు. జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ ముందస్తుగా రాఖీని లక్ష్మినరసింహారావు కట్టారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పాల డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, బీఆర్ఎస్ పార్టీ మల్యాల దేవయ్య,సర్పంచ్‌లు వంశీరావు, సంతోష్, గంగాధర్, లత, రేఖా, నాయకులు జీవన్‌గౌడ్, రమణారెడ్డి, మహేష్, ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 3వ రోజు గడప గడపకు కాంగ్రెస్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని నందీ విగ్రహం నుండి మార్కెట్ మీదుగా 3వ రోజు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ఆరాచక పాలన నడుస్తోందని, త్వరలోనే ఈ పాలనకు స్వస్తి పలుకాతామన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో కోరుట్లలో 4వేల ఇండ్లు కేటాయిస్తే, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకా 80ఇండ్లు మాత్రమే ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత, కార్యదర్శి శంకర్‌గౌడ్, నాయకులు అమరేందర్, సత్యనారాయణ,మహేందర్‌రెడ్డి, నయీం, ఖయ్యూం, లింగారెడ్డి, బాపురెడ్డి, మహిపాల్‌రెడ్డి, రిజ్వాన్, అంజిరెడ్డి, ముజిబిత్, హమీద్, లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ కోరుట్ల, లయన్స్ క్లబ్ కోరుట్ల కోటి నవదుర్గాల ఆధ్వర్యంలో ఎల్‌సీఐఫ్ ఎమర్జెన్సీ గ్రాంట్ సర్వీస్ ప్రొగ్రాంలో భాగంగా స్థానిక సినారే భవన్‌లో సుమారు 50మంది వరద బాధితులకు బియ్యంతో పాటూ నిత్యావసర వస్తువులు, దుప్పట్లను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ అనుమాండ్ల రాజరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్న అవసరాలను గుర్తిస్తూ వీలయినంత సహాయ సహకారాలు అందజేయడం క్లబ్‌ల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప గవర్నర్ సింహంరాజు కోదండరాం, జిల్లా కేబినేట్ కార్యదర్శి రమణారెడ్డి, అడిషనల్ సెక్రటరీ మోర భదేషం, జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసన్, నాయకులు దిలీప్‌రావు, చంద్రప్రకాశ్, శోభప్రవీణ్, క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు చంద్రమోహన్‌రమ్య, కుందారపు మహేందర్ ప్రేమలత, కొండబత్తిని కృష్ణరాధిక, నాయకులు ఆడెపు మధుకమల, పోతని ప్రవీణ్, జగన్, సురేష్, నారాయణ, గంగాధర్, గుణాకర్, జీవన్‌రెడ్డి, మహేష్, ధనుంజయ్, రవీందర్, శ్రీనివాస్, వందన తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం కేంద్రంలో బుధవారం రోజున ప్రభుత్వ బాలికల,బాలుర పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులతో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. రక్షాబంధన్ వేడుకలలో ఒకరికొకరు రక్ష ఉండాలని మనందరం దేశానికి రక్షగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు



పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఓటరు నమోదుపై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదు, ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం ఆర్డీఓ సోమ రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18సంవత్సరాల వయస్సులో అర్హత కలిగిన యువతీ, యువకులంతా ఓటర్లుగా నమోదు కావాలన్నారు. ఓటు హక్కు పొందిన వారందరూ ఎన్నికల్లో విధిగా పాల్గొని ఓటు వేయాలన్నారు. ఈవీయం పనితీరు ఓటు వేసే విధానాన్ని వివరించడంతో పాటూ ఓటు హక్కు వినియోగించుకునే క్రమంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఈవీయం మిషన్ల వినియోగంతో విద్యార్థులందికీ ఓటు వేయడంపై ప్రత్యక్షంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల తహశీల్దార్ ఇట్యాల కిషన్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ పోతని నవీన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ భవాని, ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతానికి చెందిన బంక శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె బంక దీప్తి మంగళవారం మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు దీప్తి మృతదేహాన్ని పరిశీలించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు శశి, కిశోర్, కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

## ఆరెస్సెస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

కోరుట్ల టౌన్,ప్రభాతవార్త



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో స్థానిక సీఎంఎస్ గార్డెన్స్‌లో రక్షాబంధన్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్ది నర్సయ్య మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలతో ముడిపడి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ వ్యవస్థ ప్రముఖ్ గట్ల శివకుమార్, కోరుట్ల వ్యవస్థ ప్రముఖ్ గంగుల రాజ్‌కుమార్, చిట్యాల శివ, గట్ల ప్రవీణ్, రవికుమార్, సృజన్, నరేష్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న ముల్కనూర్‌లో ఛాయ్ విత్ పొన్నం ప్రభాకర్

**గ్రామంలోని వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు**

చిగురుమామిడి, ప్రభాతవార్త



హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ధరఖాస్తు చేసుకొని తొలిసారిగా బుధవారం రోజున చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి వచ్చిన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ ఆధ్వర్యంలో పార్టీ అభిమానులు స్వాగతం పలికి కాలినడకన శ్రీవేంకటేశ్వర ఆలయానికి వెళ్ళి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఛాయ్ విత్ పొన్నం కార్యక్రమంలో గ్రామస్థులతో కలసి సరదాగా ఛాయ్ తాగుతూ గ్రామస్థుల బాధలు అడిగి తెలుసుకున్నారు. తమ గ్రామాన్ని దత్తత తీసుకున్న సీఎం కేసీఆర్ తమకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేదని, చేసిన అన్ని వాగ్దానాలను నెరవేర్చ లేదని పొన్నంతో వాపోయారు. ముఖ్యమంత్రి మా ఇంటికి వస్తాడు అని గొప్పలు చెప్పుకునే స్థానిక ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ గ్రామాన్ని, గ్రామస్థుల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని పొన్నం ప్రశ్నించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మీ బిడ్డగా హామీ ఇస్తున్నానని పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు చిటుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు సాంబారి బాబు, పిట్టల రాజు, గజ్జెల రాములు, ముస్కుల ప్రభాకర్‌రెడ్డి, వంగపెల్లి సాయిలు, బూస చంద్రయ్య, రంగు శ్రీధర్, వంగల రాము, చిలువేరు వెంకటేశ్, బండారుపెల్లి అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం..

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల**

పెగడపల్లి - ప్రభాతవార్త :



అన్ని వర్గాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం మండలంలోని రాములపల్లి గ్రామంలో యాదవ, కుర్మ సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షల మంజూరు పత్రాన్ని సంఘ సభ్యులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విష్ణు, నాయకులు తోట శ్రీనివాస్, పాశం తిరుపతి, తోట మహేందర్, కట్ల తిరుపతి, సాగి శ్రీనివాస్ రావు, బాధినవేని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

**-గాయపడ్డవారిని సొంత వాహనంలో ఆసుపత్రికి**

జూలపల్లి, ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన గొట్టే హన్మయ్య, అతని భార్య గొట్టే కొమురయ్యలు ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. రోడ్డుపై పడి ఉన్న వారిని చూసి అటు వైపుగా వెళ్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి క్షతగాత్రులను తన సొంత వాహనంలో ఆసుపత్రికి పంపించారు. మానవత్వం చాటుకున్నారు. ఎమ్మెల్యే దాసరి ని గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్చకులకు గౌరవ భృతిని పెంచిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

చిగురుమామిడి, ప్రభాతవార్త



దూప దీప నైవేద్యం కింద అర్చకులకు ఇచ్చే గౌరవ భృతిని 6వేల నుండి 10వేల రూపాయల వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జంగమ అర్చక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివశ్రీ ఆకవరంమఠం శివప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. వీరు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు అర్చకులకు దూప దీప నైవేద్యం పథకం కింద కేవలం 2500 రూపాయల గౌరవ భృతిని మాత్రమే ఇచ్చేవారని, ఇప్పుడు అది కాస్త 10,000 రూపాయల వరకు పెరగడం సంతోషంగా ఉందన్నారు. గతంలో 1800 ఆలయాలకు మాత్రమే ఉన్న ఈ పథకాన్ని ప్రస్తుతం 6,541 ఆలయాలకు విస్తరించడం సంతోషంగా ఉన్నదని శివప్రసాద్ అన్నారు..

## ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**-తహశీల్దార్ లగిశెట్టి భూపతి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:




18 సంవత్సరాలు నిండిన ప్రతీ విద్యార్థి ఓటర్ నమోదు చేసుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లగిశెట్టి భూపతి పిలుపునిచ్చారు. బుధవారం గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ అధ్యక్షతన ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఫాం 6 ద్వారా కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఏమైన సవరణలు ఉన్నచో ఫాం 8 ద్వారా సరిచేసుకోవచ్చునని వివరించారు. 18 ఏళ్లు నిండి ఓటు హక్కు లేని ప్రతీ విద్యార్థీ ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో సుస్థిర ప్రభుత్వ ఏర్పాటుకు భారత రాజ్యాంగం ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందని, ప్రతీ ఒక్కరు ఓటు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ఆర్ఐ శ్రావణ్, ఎన్ఎస్ఎస్ పీఓ ధర్మపురి, వెనగంటి వాణి, అధ్యాపకులు బిక్షమయ్య, మనోహర్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలో చెప్యాల కోనాపూర్ గ్రామాలలో బుధ వారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు జరుపు కున్నారు. కోనాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నేను-నీకు రక్ష, నీవు-నాకు రక్ష, మనిద్దరం దేశానికి రక్ష అంటూ ప్రతిజ్ఞ చేసి రాఖీ కట్టుకోవడం జరిగింది. అట్లాగే చెప్యాల గ్రామంలో హిందూ ధర్మ జాగరణ, హిందూ సంస్థల ఆధ్వర్యంలో దళితవాడలోని కుటుంబంలో ఇంటింటికి వెళ్లి రాఖీ కట్టి కరపత్రం ఇచ్చి రక్షాబంధన్ విశిష్టతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ జారగణ కంచర్ల గంగాచారి, నాయకులు వడ్లకొండ బుచ్చి రాములు, పులి శేఖర్, చిర్ర శ్రీనివాస్, కార్తీక్, బాపురెడ్డి, రాజ్‌కుమార్, వంశీ, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ కార్యక్రమాలు వేగవంతం చేయాలి

**-జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ టిసెర్ప్ కార్యక్రమాలకు సంబంధించి జగిత్యాల జిల్లాలోని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచాలన అందుకోసం ప్రణాళికలు రూపొందించుకొని పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి పల్లికొండ నరేష్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో డిఆర్డీఓ కార్యాలయంలో ఎపియంలతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులకు వివిధ అంశాలకు సంబంధించి కార్యక్రమాల్లో టార్గెట్ ప్రకారం ఎంటర్ ప్రైజెస్ గ్రౌండింగ్ వచ్చే నెలలో 100 శాతం పూర్తి చేయాలని, పియంఎఫ్‌యంఇ కింద ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని అలాగే ఏర్పాటు చేసే ప్రతి యూనిట్‌కు ఆ యూనిట్‌కి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయించాలని అన్నారు. అలాగే బ్యాంకు లింకేజికి సంబంధించి జిల్లాలో అన్ని బ్యాంకులు లింకేజి రుణాలు పెద్ద ఎత్తున ఇవ్వడం జరుగుతుందని కాబట్టి సిబ్బంది డాక్యుమెంట్లు తయారు చేసి సంబంధిత బ్రాంచీల్లో సబ్మిట్ చేయాలని, రాబోవు మార్కెటింగ్ కొనుగోలు కేంద్రాలకు సంబంధించి ఏర్పాట్ల కోసం ప్రణాళికలు తయారు చేసుకోవాలని, ప్రతిసెంటర్‌లో పెద్ద ప్యాడి క్లినర్ ఉండేలా చూడాలని, అలాగే గత సీజన్‌లో సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అభయహస్తంకి సంబంధించి త్వరలోనే వారి డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. స్వీప్ కార్యక్రమాలకు సంబంధించి ఎన్నికల ఓటు నమోదు కార్యక్రమాల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓటు నమోదుపై అవగాహన కల్పించాలని సిబ్బంది అందరు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున నమోదు చేయించాలని అన్నారు. ఇట్టి సమావేశంలో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీకార్, సుధీర్, డిపియంలు మాణిక్‌రెడ్డి, వెంకటేష్, మల్లేశం, వనజ, అన్ని మండలాల ఎపియంలు పాల్గొన్నారు.


## సంక్షేమ పథకాలు ప్రజలలోకి

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండల కేంద్రంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అదేశానుసారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అధ్వర్యంలో 9,10,11,12 వార్డులలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు బుధవారం ఇల్లు ఇల్లు తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, నాయకులు రొట్ల లచ్చయ్య, బత్తుల ప్రదీప్, బొమ్మెన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరుస హత్యలు జరుగుతున్న పట్టించుకోని ఎమ్మెల్యే

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త : కోరుట్ల నియోజకవర్గంలో గత కొంత కాలంగా వరుసగా హత్యలు జరుగుతున్నా, చాలా సంవత్సరాల నుంచి గంజాయి సరఫరా జరిగి చాలా మంది యువత గంజాయికి బానిస అవుతున్నారాని ఇన్ని జరుగుతున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఏమి పట్టనట్లు చోద్యం చూస్తున్నారాని కాంగ్రెస్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్‌కుమార్ విమర్శించారు.



బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లా డుతూ రాబోయే ఎన్నికల్లో తన కుమారుడు డా.కల్వ కుంట్ల సంజయ్‌ని ఎమ్మె ల్యేగా గెలిపిం చుకునేం దుకు మాత్రమే ప్రాధా న్యం ఇస్తున్నారే తప ్ప నియోజకవర్గంలో వరుసగా ఇన్ని హత్యలు జరుగుతున్నా హత్యలకు కారణమైన నిందితులను గురి ్తంచడంలో, గంజాయి సరఫరాను నియంత్రిం చడంలో విఫలమయ్యారాని పేర్కొన్నారు. ఇప్పటికైనా కోరుట ్ల నియోజక వర్గంలో సంబంధితాధికారులతో నిఘా ఏర్పాటు చేయించి గంజాయి, ఇతర మత్తు పదార్థాలను నియోజక వర్గంలోకి సరఫరా కాకుండా ప్రత్యేక దృష్టి సారించానలి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్‌క్లబ్ సేవలను మరింత విస్తృత పరచాలి

**-జిల్లా గవర్నర్ హనుమండ్ల రాజరెడ్డి**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్‌క్లబ్ సేవలను మరింతగా విస్తృత పరిచి అందించాలని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ హనుమండ్ల రాజరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కెఎంఆర్ గార్డెన్స్‌లో మండల వ్యాప్తంగా పలు గ్రామాలకు చెందిన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్థికంగా దెబ్బతిన్న 30మంది నిరుపేద కుటుంబాలకు 25కెజిల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరకులను, దుప్పట్లను మల్లాపూర్ లయన్స్‌క్లబ్ సభ్యులతో కలిసి జిల్లా గవర్నర్ బుధవారం పంపిణీ చేశారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన లయన్స్‌క్లబ్ ద్వారా కంటి పరీక్షలను నిర్వహించాలని, సేవ రంగంలో మల్లాపూర్ లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. ప్రతినెల ప్రజలకు వినూత్నమైన సేవా కార్యక్రమాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సీనియర్ నాయకులు కోదండ రాములు, రమణారెడ్డి, మోర బద్రేశం, లయన్స్‌క్లబ్ రిజినల్ సెక్రటరి రుద్ర రాంప్రసాద్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, సభ్యులు తోట రాజరెడ్డి, క్యాతం సురేష్‌రెడ్డి, మోర సతీష్, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మార్గం రాజేశ్వర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్

ఓదెల, ప్రభాతవార్త :



ఓదెల మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన అదరపు కలెక్టర్‌కు స్వాగతం పలికి వారిని సన్మానించి పుష్పగుచ్ఛం అందేస్తున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి నూతనంగా వచ్చిన కార్యాలయ సిబ్బందికి వారు పనిచేసే విధులపై అలాగే ధరణి పై పూర్తి అవగాహణ కార్యాలయానికి నూతనంగా వచ్చిన కార్యాలయం సిబ్బందికి వారు పనిచేసే విధులపై అలాగే ధరణిపై పూర్తి అవగాహణ కల్పించినారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.యాకన్న, ఆర్‌ఐలు బి.రాజేందర్, నర్సింగరావు, జూనియర్ అసిస్టెంట్ అనిల్ నూతనంగా వచ్చిన సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవ వేడుకలను మంగళవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రాంథిక భాష ఉద్యమానికి గిడుగు రామ్మూర్తి శ్రీకారం చుట్టారాని తెలిపారు. వ్యావహారిక భాష మాత్రం అందరికి సులబంగా అవగాహన కల్గుతుందని గిడుగు రామ్మూర్తి ఆధ్వర్యంలో ఒక కమిటిని ఏర్పాటు చేశారాని ఆ కమిటి చేసిన కృషి తో వ్యవహరిక భాషోద్యమానికి పితామహుడిగా గుర్తింపు పొందారాని స్పష్టం చేశారు. గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాష దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందని తేనె కన్న తీయనిది తెలుగు భాష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు వెంకయ ్య, మధుబాబు, అంజయ్య, దోస గణేష్, భోదనేతర సిబ్బంది అన్వేష్, లక్ష్మినారాయణ, మునీర్, లింగం, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి

**-బిఎస్పి జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి**

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో బుధవారం మెట్‌పల్లి ఆర్డీఒ కార్యాలయం ముందు బుధ వారం ధర్నా నిర్వహించారు. ఈమేరకు బిఎస్పి జిల్లా అధ్య క్షుడు మాట్లాడుతూ బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీన్‌కుమార్ పిలుపు మేరకు బిసి వర్గానికి చెందిన నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మెన్ జానయ్య యాదవ్‌పై మంత్రి జగదీశ్వర్ అక్రమంగా కేసులు పెట్టి పిడి యాక్ట్ పెట్టడాన్ని నిరసిస్తూ సిఎం వెంటనే జగదీశ్వర్‌రెడ్డిని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేసి వెంటనే ఆరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు గోరుమంతుల ప్రభాకర్, మెట్‌పల్లి పట్టణాధ్యక్షుడు బోనగిరి అమర్, నాయకులు గొర్రె భీమన్న, సురేంధర్, కురమ్మ దేవన్న, రఘు, చిన్నయ్య, హన్మక్క, ఆశోక్, తదితరులు పాల్గొన్నారు.

## శిష్యులారా...గెజిటెడ్ అధికారులుగా నియమకం కావాలి

**-రిటైర్డ్ పిడి గంగాధర్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



ప్రభుత్వ శాఖలల్లో తన శిష్యులందరూ గెజిటెడ్ అధికారులుగా నియమకం కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవి విరమణ చేసిన ఫిజికల్ డైరెక్టర్ మెట్‌పల్లిలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో పిడి ఆల్ రౌండర్ గంగాధర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సహాయ ఆచార్యులుగా నియమితులైన కె.వెంకయ్య, బిల్ల రాజేంధర్‌లను ఆదే కళాశాలలో ఆయన శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు గంభీర్‌పూర్, కోరుట్ల, మెట్‌పల్లి తదితర పట్టణాల్లో గల విద్యా సంస్థల్లో పిఈటిగా, పిడిగా పని చేశానని కానీ ఆ సమయంలో శిష్యులందరూ వినయ విధేయతలు కల్గి ఉండి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారాని గుర్తుకు చేశారు. కష్టపడిన విద్యార్థులు ఎప్పుడైన విజయం సాధిస్తారాని అందుకు నిదర్శనం వెంకయ్య, రాజయ్యలు అని ఉదాహరించారు. వెంకయ్య, రాజేంధర్‌లను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్, ఉపన్యాసకులు మధుబాబు, గట్టయ్య, అంజయ ్య, గణేష్, భోదేనతర సిబ్బంది అన్వేష్, లక్ష్మినారాయణ, బాబు, మునీర్, లింగం, భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా గ్రామంలో గడప గడపకు బిజెపి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో గడప గడపకు బిజెపి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా బంజారా మహిళలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్‌కు, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేంధర్‌గౌడ్‌లకు బిజెపి నియోజకవర్గంలో అధికారంలోకి రావడానికి విజయం కోసం రాఖీని కంకణంగా కట్టి డబ్బా గ్రామంలో అధిక మెజారిటితో తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు మల్లేష్, నాయకులు నరేష్‌యాదవ్, దేవన్న దేవిలాల్, కంఠం రాకేష్, నేమూరి గంగాధర్, రాజేంధర్, అబ్బూరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జెన్‌కో ఎస్‌సికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న చెరువు శిఖం భూమిలో వినాయకుని మండపం స్థానిక టెంపుల్ అపోజిట్ ఏరియా కాలనీవాసులు నిర్మించుకునే క్రమంలో జెన్‌కో సిబ్బంది వచ్చి అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అక్కడికి చేరుకొని అధికారులతో చర్చించారు. వ్రాతపూర్వకంగా జెన్‌కో ఎస్‌సికి వినతి పత్రాన్ని అందించి వినాయకుని మండపం నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఈదునూరి హరి ప్రసాద్, నస్రీన్ బేగం, ఈసంపల్లి అంజుల్, అప్పాసి శ్రీనివాస్, ఎండి.రషీద్, సింగంకిరణ్ గౌడ్, మొగిలి, దండగుల సతీష్, గోగుల ప్రసాద్ తదితరులున్నారు.

## నాగంపేటలో మూఢ నమ్మకాలపై పోలీసు కళా బృందంచే అవగాహన సదస్సు

**- ప్రజలు మూఢ నమ్మకాలను విడనాడాలి**

**- హుజురాబాద్ ఏసిపి ఎల్.జీవన్‌రెడ్డి**

జమ్మికుంట, ప్రభాతవార్త.

జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో పోలీసు కళా బృందంచే మూఢ నమ్మకాలపై ఆట పాటలతో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట పట్టణ సిఐ బి.రమేష్ ఆధ్వర్యంలో పోలీసు కళా బృందం ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ ఏసిపి ఎల్.జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మూఢ నమ్మకాలను విడనాడాలని, గ్రామాల్లో ఇంకా చాలా మంది ప్రజల్లో మూఢ నమ్మకాలు ఉన్నాయని నమ్ముతున్నారని, దయచేసి అలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. మ్యాజిక్ ద్వారా ముల్కల కాంతయ్య ఎఆర్‌ఎస్‌ఐ చక్కటి ప్రదర్శన ఇచ్చారు. మాయలు మంత్రాలు లేవు అని కళ్లకు కట్టినట్లుగా చూపించారు. ముఖ్యంగా యువత గ్రామాల్లో మత్తుకు బానిసలు అవుతున్నారని, గంజాయి, డ్రగ్స్, సిగరేట్ లాంటి మత్తుకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ బర్పాటి రమేష్, ఎస్‌ఐ శ్రీధర్, గ్రామ సర్పంచ్ చందుపట్ల స్వామి కృష్ణా రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, పాలక వర్గం ఎంపిటిసి రాజయ్య, పోలీసు కళా బృందం ఇన్‌ఛార్జి ముల్కల కాంతయ్య, ఎఆర్ ఎస్‌ఐ టీం సభ్యులు తదితరులున్నారు.

# 18 అంశాలను అమోదం తీర్మానం చేసిన మున్సిపాల్ కౌన్సిల్

**-వినాయక,బతుకమ్మ నిమ్మజ్జనం ఏర్పాట్లుకు 43.50లక్షలు**

**- బాక్స్ డ్రైనేజి నిర్మాణం 2కోట్ల 50లక్షలు**

**- మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి 18 అంశాలతో బిల్లును మున్సిపాల్ కౌన్సిల్‌లో తీర్మాణం చేయడం జరిగిం దని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. బుధవారం మున్సిపాల్ కార్యాలయంలో సాధా రణ సమావేశం నిర్వహిం చిన అనంతరం నిర్వహించిన సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లా డుతూ వర్షాకాలం లో పాత బస్టాండ్ ఏరియాలో నిలిచి ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగు చున్నందున వరద నీటిని మల్లించేందుకు ప్రస్తుత డ్రైన్ సరిపోనందున తిరిగి 1.5 మీటర్లు వెడల్పుతో కొత్తగా బాక్స్ డ్రైన్ నిర్మించడం కోసం 2కోట్ల 50లక్షల రుపాయల నిధులు అవసరం అవుతుందని మున్సిపల్ ఇంజనీర్ తెలిపడం జరిగిందన్నారు. రాబోయే వినాయక చవితి పండుగ,నిమజ్జనం ఏర్పాట్లకు సంబంధిం చిన నిధులు 15లక్షలు, బతుకమ్మ నిమ్మజనం కొరకు అవసరమైన లైటింగ్ జెసిబి,ట్రాక్టర్ వంటి వాటి ఖర్చుల నిమిత్తం 28.50లక్షల రుపాయల నిధుల మంజురుకు అమోదం తెలుపడం జరిగిందని అన్నారు. పలు అంశాలను అమోదం



తెలుపడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ , మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి, మున్సిపల్ మేనేజర్ మీర్జ పసహాత్ అలీ బేగ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**
**అది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షుడు అది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు అర్డీవో కార్యలయం ఎదుట చేస్తున్న 3వ రోజు చేస్తున్న రిలే దిక్షకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అది శ్రీనివాస్ సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉండవని అందరిని పర్మినెంట్ చేయడం జరుగుతుందని అన్నాడు కాని ఇప్పటి వరకు వారి సమస్యలు పరిష్కరించడం లేదని అన్నారు.మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలువులు ఇవ్వాలని అన్నారు. కోర్టు ఉత్వర్తుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలని అన్నారు.రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను పరిష్కస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,సంగీతం శ్రీనివాస్, తుమ్మ రాజేందర్, దేవేందర్, ఉపేందర్, నరేష్, నీరజ, భవాని,తిరుపతి, కళ్యాణి, లావణ్య, వెంకస్వామి, అకుల శ్రీనివాస్, రవీందర్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల మున్సిపాలిటి అప్పుల ఊబిలో

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపాలిటి అప్పుల ఊబీలో ఉందని బిజెపి 10వార్డు కౌన్సిలర్,ఫ్లోర్ లీడర్ బొల్గం నాగరాజు అన్నారు. బుధవారం మున్సిపల్ సాధారణ సమావేశం ముగిసిన అనంతరం నాగరాజు మాట్లాడుతూ మున్సి పాలిటిలో జీతాలు ఇవ్వలేని దుస్దితి ఉందని, వార్డులో బోరు మోటరు రిపేరుకు డబ్బులు ఇవ్వలేని పరిస్ధితులలో సిరిసిల్ల మున్సిపాలిటి ఉందని అరోపించారు. ఇంటి పన్నులు వసులు చేయడంలో 100శాతం పూర్తి చేసి ప్రజల అవసరాలకు మాత్రం నిధులు వాడడం లేదని అన్నారు.ఇంటి బిల్లు పెంచి వసులు చేసిన ప్రజల సమస్యలకు వాడడం లేదని అన్నారు. మున్సిపాలిటిలో పని చేసే సిబ్బందికి 8 నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. వార్డులలో సమస్యలు పరిష్కరం కోసం నిధులు ఉండవు కాని అనవరమైన వాటికి నిధులు మంజురు చేయడం జరిగిందన్నారు.

# ఏఎంసి చైర్‌పర్సన్,వైస్ చైర్మన్‌ని సన్మానించిన నాస్కాబ్ చైర్మన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల ఏఎంసి చైర్‌పర్సన్ పుసపల్లి సరస్వతిని,వైస్ చైర్మన్ బండారి శ్యాంను బుధవారం క్యాంప్ కార్యాలయంలో నాస్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా నాస్కాబ్ చైర్మన్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కరం కోరకు కృషి చేయాలని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చైర్‌పర్సన్ నియమాకానికి సహకరించిన పెద్దలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్గి రాములు,మహేందర్,ధన్‌రాజ్,గజభీంకార్ రాజన్న,తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణవేణి పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ కృష్ణవేణి పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలను పాఠశాలల ప్రిన్సిపల్ రాజిరెడ్డి నిర్వహించారు.బుధవారం ముందస్తు రాఖీ పండుగ వేడుకలకు పట్టణ సిఐ ఉపేందర్ హజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్ధినిలు విద్యార్ధులకు రాఖిలు కట్టి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణ సిఐ ఉపేందర్‌కు విద్యార్ధినిలు,ఉపాధ్యాయినిలు రాఖీ కట్టి రాఖి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అన్నా చెల్లెల అనుబంధానికి గుర్తుగా రాఖి పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

# నివేశ స్ధలాలకు రిజిస్టేషన్ హక్కు కల్పించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని బివైనగర్,సుందరయ్యనగర్, ఇందిరా నగర్,పద్మనగర్ రాజీవ్‌నగర్‌లలోని నివేశ స్ధలాలకు ప్రభుత్వ సర్వే నంబర్ అధారంగా రిజిస్టేషన్ హక్కు కల్పించాలని సిపిఎం నాయకుడు ముషం రమేష్ డిమాండ్ చేశారు.బుధవారం చలో కలెక్టర్ లో భాగంగా కలెక్టరేట్ ఏదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకుడు మూషం రమేష్ మాట్లాడుతూ నివేశ స్ధలాలో ఇండ్లు నిర్మించుకోవడం జరిగిందని వాటికి రిజిస్టేషన్ హక్కులు లేనందున ఎలాంటి బ్యాంకు లోన్ ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వ నివేశ స్ధలాలకు రిజిస్ట్రేషన్ హక్కులు హామి ఇవ్వడం జరిగిందని వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ,పద్మ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్లా నారాయణ రెడ్డి

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన దొంతి సత్యనారాయణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటివలే మృతి చెందగా బుధవారం రోజు వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు.ఈ సంధర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం వారి కుటుంబసభ్యులకు ఐదువేలు ఆర్ధికసాయం అందజేశారు.వారి వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కమాన్‌పూర్ లో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పరామర్శలు

కమాన్‌పూర్-ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలోని కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు పిడుగు శంకర్ తల్లీ పిడుగు గౌరమ్మ ఇటీవలే మృతిచెందగా అదేవిధంగా కిష్టంపల్లిలో బర్ల రాజమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే శ్రీధర్ బాబు బుధవారం పరామర్శిం చారు.అనంతరం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# సోదర స్నేహ బంధాలకు సూచిక రక్షాబంధన్

**-బీజేపి నాయకులు మొలుమూరి శ్రీనివాస్**

రామగిరి-ప్రభాతవార్త



సమాజంలో మానవ సంబం ధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో సోదర బంధాలను,స్నేహ సంబం ధాలను పెంపోందిచేలా గత సంస్కృతిని సాం ప్రదాయాలను గుర్తు చేస్తూ భవిష్యత్తుకు భరోసా నిచ్చే రక్షాబంధన్ వేడుకలను రామగిరి మండల బీజేపి పార్టి ఆద్వర్యంలో మండలంలోని క్రిష్ణవేణి, హిల్‌ఫోర్ట్, కాకాతీయ,ప్రగతి పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.అనంతరం నీకు నేను రక్షా నాకు నువ్వు రక్షా మనమిద్దరం దేశానికి రక్షా అంటూ విద్యార్థులందరూ ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు.చంద్రయాన్ విజయవంతం పట్ల శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేసి ఈ ప్రయోగం యొక్క ఉపయో గాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపి మంథని ఐటిసెల్ కన్వీనర్ తొట్ల రాజు,మండల యువ నాయకులు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్,కుంట చక్రి పాఠశాల ఉపాద్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు..

# నియోజకవర్గంలో గోడలపై రాస్తున్న చేతిరాతలు షురువయ్యాయి



**- ఓటర్ దేవుళ్లు వారి తలరాతలు రాయాల్సి ఉంది**
**- ఐదు మండలాల పరిధిలో ఎక్కడ చూసిన రాతలే**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సృష్టిలో మూడు కోట్ల జీవరాసులకు ప్రాణం పోసి ఆ బ్రహ్మ దేవుడు వారి తలరాతలు రాస్తాడని వేదాలు చెబుతున్నాయి.. ప్రజాస్వామ్యంలో మాత్రం నాయకులుగా పాలన కొనసాగించే వాళ్ల తలరాతలను మాత్రం ఓటర్ దేవుళ్ళ 5ఏళ్లకు ఒకసారి మంచి, చెడులను దృష్టిలో పెట్టుకుని, గతంలో రాసినవారికే మళ్లీ రాయడం, లేక వారి జాతకంలోని తప్పులను గుర్తించి తిరగరాసే శక్తి ఓటర్ దేవుళ్లకు మాత్రమే ఉంది. ఆ రాతలు రాయడానికి 3-4 మాసాల సమయం ఉన్నప్పటికి కరీంనగర్ జిల్లాలోని ప్రతిష్టాత్మకమైన హుజురాబాద్ శాసనసభ నియోజకవర్గంలో హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో గత నాలుగు రోజులుగా అధికార బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నికల నినాదాలను గోడలపై రంగురంగుల అక్షరాలతో లిఖిస్తూ ఎన్నికల ప్రచార రాతలు షురువయ్యాయి. కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో ఒకటైన తెలంగాణ రాష్ట్రం శాసనసభ సాధారణ ఎన్నికలు డిసెంబర్ మొదటి వారంలో లేక, చివరి వారంలో జరుగుతాయన్న సంకేతాలు ఇవ్వడంతో రాష్ట్రంలో నాలుగు ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటికే వారి అమ్ముల పొదల్లో ఉన్న అస్త్ర చస్త్రాలను ఒక్కొక్కటిగా బయటకు తీస్తున్నారు. అధికార భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఇప్పటికే 119 స్థానాలలో 105 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. అందులో హుజురాబాద్ స్థానం మొదటి లిస్టులో ఉండడం, ఇక్కడ ప్రచార పర్వానికి ఊపిరిపోసింది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బుధవారం సాయంత్రం వరకు సైతం ఇంకా గాంధీభవన్‌లో అభ్యర్థుల ఎంపికపై వడపోత కొనసాగిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ (బిజెపి) తమ అభ్యర్థులను ఇప్పటికే సగం మందిని బిజెపి అధిష్టానం గుర్తించి వారి వారి జాబితాను సిద్ధంగా ఉంచింది. రాష్ట్రంలో గత కొంత కాలంగా బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో రోజు రోజుకు ముందుకు సాగుతున్నది. 119 స్థానాలకు గాను బిఎస్పి పార్టీ సైతం అర్హులైన 70మంది వారి వారి జాబితాలను సిద్ధం చేసినట్లు ప్రభాతవార్తకు తెలియవచ్చింది. హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కౌశిక్‌రెడ్డిని ప్రకటించిన నాటి నుండి నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలో ఇప్పటికే ఆర్ట్ కళాకారులచే అభ్యర్థి పేరు, పార్టీ పేరు, పార్టీ గుర్తు నాయకత్వాలు వర్ధిల్లాలి అంటూ సప్త వర్ణాలతో గోడ రాతలు నియోజకవర్గంలో మెరిసిపోతున్నాయి. ఇప్పటికే 25శాతానికి పైగా గోడ రాతలు పూర్తి కావచ్చాయి. అన్ని మండలాల పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద మేజర్ గ్రామ పంచాయితీల వద్ద కేసిఆర్, కేటిఆర్, అభ్యర్థి కౌశిక్‌రెడ్డి పార్టీ కారు గుర్తులను పెద్ద ఎత్తున కటౌట్ల రూపంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రచార ఆరుబాటులు ఎన్నికల ప్రచార నోటిఫికేషన్ వచ్చే నాటికి అమలు కానున్నడంతో ఆ తదుపరి నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల అధికార యంత్రాంగం గోడలపై రాతలను, ఫ్లెక్సీలను, కటౌట్లను బేషరతుగా తొలగిస్తుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకున్న అధికార పార్టీ రెండు మాసాల పాటు ఈ ప్రచార పర్వాన్ని వాడుకోనున్నట్లు తెలుస్తుంది. భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఎన్నికల కన్వీనర్ ఈటల రాజేందర్ ఆయనే ఎన్నికల బరిలో యధావిధిగా కొనసాగబోతున్నట్లు బిజెపి వర్గాలు స్పష్టం చేసాయి. కానీ ఇంత వరకు బిజెపి ప్రచార పర్వాన్ని ప్రారంభించలేదు. బిజెపి అత్యున్నత స్థాయి నేతలతో నియోజకవర్గ నేతలు మరుకైన కార్యకర్తలకు పది రోజుల పాటు దిశ, నిర్దేశం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా హుజురాబాద్ నియోజకవర్గం నుండి 11మంది అభ్యర్థులను గాంధీభవన్‌లో ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నారు. వారందరిపైన ఇప్పటికే కాంగ్రెస్ అధిష్ఠానం స్థానికంగా సర్వేలు నిర్వహించింది. దరఖాస్తు చేసుకున్న 11మంది కాకుండా ఒకటి, రెండు రోజుల్లో బలమైన స్థానిక రాజకీయ నేతను 12వ వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తారన్న ప్రచారం నియోజకవర్గంలో కొనసాగుతున్నది. బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) రేపు జరుగనున్న ఎన్నికల్లో బిసీలకు 50శాతంపైగా సీట్లు కేటాయిస్తామన్నారు. మహిళలకు సగం సీట్లు కేటాయిస్తామని బహుజనులంతా ఏకం కావాలని రాష్ట్ర బిఎస్పి కన్వీనర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గంలో విద్యావంతురాలైన స్థానిక మహిళా అభ్యర్థిని బరిలో దింపుతారని, ప్రచారం జరుగుతుంది. ఈసారి హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలు ఎలా తీర్పు ఇస్తారో అని, రాష్ట్రంలోని 118 నియోజకవర్గాల ప్రజలు కళ్లల్లో వత్తులు వేసి ఎదురుచూస్తున్నారు.

## వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రికి వినతి



**వేములవాడ ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్‌ను వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.వేములవాడ నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిదులు మంజూరి చేయాలని కోరామని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇందులోప్రధానంగా సాగునీటి రంగంలో 704 కోట్లతో కలికోట సూరమ్మ చెరువు, ఎత్తిపోతల పథకం మధ్యమానేరు ముంపు గ్రామాల పెండింగ్ 40 కోట్ల నిధులు విడుదల, ఎల్లంపల్లి పెండింగ్ 42 కోట్లు, చెపట్టిపల్లిన పనులకు మరో 42 కోట్లు కలవు. రోడ్లు బ్రిడ్జిలకు సంబందించి ప్రధానంగా కొనరావుపేట మండలంలో మూడు, వేములవాడ లో ఒకటి అదేవిధంగా అన్ని మండలాల్లో కీలకమైన ఆర్అండ్‌బి, పంచాయితి రాజ్ రోడ్లకు 140 కోట్లు, రుద్రంగి, భీమారంలలో 30 పడకల ఆసుపత్రికినిధులు కేటాయించాలని అడిగమన్నారు. వేములవాడ పట్టణ సమగ్రాభివృద్ధికి బడ్జెట్‌లో కేటాయించిన 100 కోట్లు రోడ్డు వైడినింగ్, నూతన బస్టాండ్, డ్రైనేజి విడుదల కోసం చర్చించమన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం కోనరావుపేట కథలాపూర్, మన్నెగూడెం మండలాల ప్రజా కోరికను తీర్చాలని కోరినట్లు తెలిపారు.

## ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌ను సందర్శించిన టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌ను టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులను కలిసి వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు వర్క్‌షాప్‌ను ఇక్కడికి తరలించడంలో చూపిన చొరవ, శ్రద్ధ ఇక్కడ నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడంపై చూపటం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్క్‌షాప్ ఇక్కడికి తరలివచ్చి నెలలు గడుస్తున్న ఇంకా క్యాంటీన్ పనుల ఏర్పాటు చేయలేదని, కనీసం రెడీగా ఉన్న ఆర్ఓ ప్లాంట్ ఫిట్ చేయించి, కార్మికులకు తాగునీటి వసతి కూడా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే టిబిజికెఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు ఆవునూరి రాజేశం, సిరంగి శ్రీనివాస్, ఆకుతోట సమ్మయ్య తదితరులున్నారు.

# జగిత్యాల ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో అబ్బురపరిచిన ఆల్ఫోర్స్ భాయి భహేన్ ఉత్సవ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ శాంతి స్థాపనకై,ప్రేమ ఆప్యాయతలను చూపడానికి ఉత్సాహాన్ని చూపాలని, సమాజంలో అభివృద్ధికై పాటు పడాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల శివవీధిలో, కృష్ణనగర్‌లో ఆల్ఫోర్స్ ఈటెక్నో స్కూల్లో ఘనంగా నిర్వహించినటువంటి ముందస్తు రాఖీ పౌర్ణమి ఆల్ఫోర్స్ ఉత్సవ్ అనే పేరుతో ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.శ్రావణమాసం అత్యంత విశిష్టమైనదని అందులో ముఖ్యమైనటువంటి పర్వదినాల్లో రాఖీ పౌర్ణమి ఒకటని తెలియజేస్తూ ఈ రాఖీ పౌర్ణమి రోజున ఇంటి ఆడబిడ్డలు వారి తల్లిదండ్రులు,సోదరుల ఆశీస్సులు పొందడానికై వారు సుఖ సంతోషాలతో ఉండడానికై రక్షణకు రాఖీల రూపంలో కడతారని చెప్పారు.రాఖీ పౌర్ణమి సోదర భావాన్ని పెంపొందించేలా పండుగను పెద్ద ఎత్తున జరుపుకుంటారని ప్రత్యేకంగా గుజరాతీయులు,మరాఠీలు,రాజస్థానీలు ఈపండుగను చాలా పెద్ద రీతిలో జరుపుకోవడమే కాకుండా దాన ధర్మాలు సైతం చేస్తారని తెలుపుతూ ఈ రాఖీ పౌర్ణమి శ్రావణ పౌర్ణమి ,జంధ్యాల పౌర్ణమిగా పిలుస్తారు. సోదరి తన సోదరుడు అంచలంచలుగా ఎదగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ఈ రక్ష సోదరునికి రాఖీ రూపంలో కడుతుంది అని గుర్తు చేశారు.ఊరు మీ పండుగను భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో జరుపుకునే వారిని నేడు భారతదేశం మొత్తం కూడా ఈ ఉత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి అన్నాచెల్లెళ్ల అనుబంధం ప్రేమకు ప్రతిరూపం నాటిక ఆలోచింపజేసింది.మరో విద్యార్థులు ఆలపించినటువంటి సోదర ఓ సోదరా నేను నీకు రక్షా నువ్వు నాకు రక్ష ఎల్లప్పుడూ అనే పాట అహంతులకు నాటుకుంది.సుమారు 100 మంది విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చేసి పండుగ వాతావరణ ఉట్టిపడేలా చేశారని,విద్యార్థినిలు డాక్టర్ వి.నరేందర్‌రెడ్డికి రాఖీని కట్టి వారి ప్రేమ ఆప్యాయతలను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రెండు దశాబ్దాలుగా పాలక ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయిస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఆచరణలో పూర్తిగా విఫలమైయ్యారని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో చేసే ఆందోళన పోరాటాలకు సిపిఎం పార్టీ ప్రత్యక్షంగా పరోక్షంగా అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.నరేష్ పటేల్, సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, చంద్రకళ, రాజమౌళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాను పకడ్బందీగా నమోదు చేయాలి

**- ఓటరు నమోదు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



**కొనరావుపేట,ప్రభాతవార్త:** ఓటరు జాబితాను పకడ్బందీగా నమోదు చేపట్టాలనీ అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. బుధవారం కొనరావుపేట మండలం కొలనూర్,మర్తనపేట గ్రామాల్లోని ఓటరు నమోదు కేంద్రాలను ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకుల పేర్లను ఓటరు జాబితాలో తప్పకుండా నమోదు చేయాలన్నారు. ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా, జాబితాను తయారు చేయాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో అర్హత కలిగిన వారంతా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏమైనా సందేహాలుంటే తమ దృష్టి తీసుకురావలన్నారు. ఆయన వెంట వేములవాడ ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ విజయ ప్రకాష్‌రావు, ఆర్ఐ రాజశేఖర్, బీఎల్వో సూపర్‌వైజర్ ఖాజాపాషాలు ఉన్నారు.

# కలెక్టర్‌కు రాఖీలు కట్టిన అల్ఫోర్స్ విద్యార్థులు



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** సంస్కృతి సాంప్రదాయాలను పాటించడం ద్వారా విలువలను పరిరక్షించవచ్చని, అభివృద్ధిని పెంపొందించవచ్చని జిల్లా కలెక్టర్, కరీంనగర్ మెజిస్ట్రేట్ డాక్టర్ బి.గోపి ఐఏఎస్ అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి సారథ్యంలో రాఖీ పండుగను పురస్కరించుకొని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల విద్యార్థినిలు స్థానిక క్యాంప్ ఆఫీసులో వారికి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హిందు సాంప్రదాయాలలో రాఖీ పండుగకు విశిష్టత చాలా ప్రత్యేకమైనదని, అభివృద్ధికి ప్రధాన సూచిన అని చెప్పారు. సమాజంలో సోదరభావం పెంపొందించడానికై ఈ ఉత్సవం ఎంతగానో ఉపకరిస్తుందని గుర్తు చేశారు. అనంతరం డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాకు యువ అధికారి రావడం, ప్రజలకు అన్ని వనరులను అందుబాటులోకి తెస్తు ప్రత్యేకమైన గుర్తింపు పొందడం చాలా అభినందనీయమైనదని, మన కలెక్టర్‌కి విశేష అనుభవం ఉందని, సమన్వయానికి గొప్ప నిర్వచనమని చెప్పారు. కలెక్టర్‌ని స్ఫూర్తిగా తీసుకొని అత్యుత్తమ శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వేడుకలు జరుపుకోవడమే కాకుండా సమాజానికి అన్ని రకాలుగా చేయూతనిస్తున్న యువకులు వారికి వివిధ పారితోషకాలను అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగ ముగిసిన నగరపాలక సంస్థ సాధరణ సర్వసభ్య సమావేశం

- మేయర్ సునీల్ అధ్యక్షతన 17 ఎజెండా అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం
- ప్రశ్నోత్తర సమయంలో ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై సభలో సుదీర్ఘ చర్చ
- వీలిన గ్రామాల డివిజన్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి





**కరీంనగర్, ప్రభాతవార్త:** నగర ప్రజలకు సమస్యలు లేకుండా, అభివృద్ధి పనులు చేపట్టి సౌకర్యాలు కల్పించడమే నగరపాలక సంస్థ పాలకవర్గం బాధ్యత అని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో నూతన సమావేశం మందిరంలో బుధవారం సాధరణ సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగింది. మేయర్ యాదగిరి సునీల్ రావు అధ్యక్షతన, లోకల్ బాడీ అదనపు కలెక్టర్(నగరపాలక సంస్థ కమీషనర్) ప్రఫుల్ దేశాయ్ సమక్షంలో 17 ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రశ్నోత్తర సమయంలోఓ పాలకవర్గ సభ్యులు డివిజన్ల వారిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. పలు డివిజన్‌లలో తలెత్తుతున్న పారిశుధ్యం, మంచి నీటి సరఫరా, వీది దీపాల నిర్వహణ, డ్రైనేజీ, రోడ్ల సమస్యలతో పాటు జరుగుతున్న అభివృద్ధి పనులు తదితర అంశాలపై సూదీర్ఘంగా సభలో చర్చించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో సాధరణ సర్వసభ్య సమావేశాన్ని ముగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. విలీన గ్రామాల డివిజన్‌లలో మంచి నీటి సరఫరా సమస్యను తీర్చేందుకు రూ.147 కోట్ల నిధులతో టెండర్లు పిలుస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా 132 కోట్ల నిధులు సంబంధించిన అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియ ముగిసిందని, మరో వారం రోజులు డివిజన్ల వారిగా పనులు ప్రారంభం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కోరిక మేరకు కరీంనగర్ నగరాన్ని గొప్ప నగరంగా మార్చేందుకు నగరపాలక సంస్థ పనిచేస్తుందని తెలిపారు. ఈ సర్వ సభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా చిన్నారులు స్వయంగా తయారు చేసిన రాఖీలను కట్టుకున్నారు. రాఖీ ప్రాశస్త్యాన్ని తెలిపే నాటికను చిన్నారులు చూడముచ్చటగా ప్రదర్శించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన గాన, నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. పాఠశాల ఆవరణలోనే కాకుండా రక్షాబంధన్ వేడుకలను విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి సామాజిక దృక్పథంతో పోలీస్ స్టేషన్, అనాధశ్రమమం, అంధుల పాఠశాలలో జరుపుకున్నారు. నిరంతరం విధి నిర్వహనలో తీరిక లేకుండా ఉంటూ పండుగ రోజు కూడా మన సంరక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న పోలీస్‌లకు నగరంలోని 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రేకుర్తిలోని అందుల పాఠశాల విద్యార్థులకు రాఖీలు కట్టారు. అంతేకాకుండా కుటుంబ సభ్యులు ఎవరూ లేకుండా అనాధలుగా జీవనం సాగిస్తున్న స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి అనాధ ఆశ్రమంలోని వృద్ధులకు రాఖీలు కట్టి వారి పెద్దమనసుని చాటుకుని ఆనందాన్ని పంచుకున్నారు. రక్షాబంధన్ వేడుకలలో భాగంగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక 2వ పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, పోలీస్ సిబ్బంది, పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, వినోద్‌రావు, వియుఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రాము, రబీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత, ఉపాధ్యాయులు దిడ్డి అభినవ్ రాజు, గోలి సుధాకర్, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేకుర్తిలోని ఉదార నేత్ర వైద్యశాలను సందర్శించిన శాతవాహన ఉపాకులపతి మలేష్

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** శాతవాహన విశ్వ విద్యాలయం ఉపాకులపతి ఆచార్య మల్లేష్ సంకసాల బుధవారం రేకుర్తిలోని ఉదార కంటి ఆసుపత్రిని సందర్శించారు. సతీసమేతంగా కంటి పరీక్షలు చేయించుకొని ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి పేదలకు ఆసుపత్రి చేస్తున్న నామ మాత్ర రుసుముతో చేస్తున్న వైద్య సేవలను ప్రశంసించారు. ఆసుపత్రిలో ప్రారంభించిన నూతన విభాగలైన మెల్ల కన్ను, రేటిన, గ్లాకోమాలను సందర్శించి వాటి ద్వారా పేదలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. లయన్స్ క్లబ్ కరీంనగర్ ఆసుపత్రి ద్వారా నిర్వహిస్తున్న నేత్ర జ్యోతి పథకానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. విశ్వావిద్యాలయంలోని జాతీయ సేవాపథకం వాలంటీర్ల ద్వారా, విద్యార్థుల ద్వారా ఆసుపత్రిలో వివిధ రకాల చెట్లను నాటడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ నిరుపేద రోగులకు వివిధ రకాల కంటి పరీక్షలు ఉచితంగా చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండా వేణుమూర్తి, ట్రస్ట్ సభ్యులు ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, విశ్వావిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.వరప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ ఎం.రవీందర్, సూపరింటెండెంట్ సిహెచ్.హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.



## బ్లూబెల్స్ పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో బుధవారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జలగ సునీత మనోహర్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి రాఖీ పండుగ విశిష్టతను తెలియజేశారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున రాఖీ పండుగ జరుపుకుంటారని, రక్షాబంధన్ అంటే సోదరీ సోదరుల మధ్య ఉన్న ప్రేమను చాటి చెప్పేందుకు అత్యంత ఘనంగా జరుపుకునే ప్రత్యేకమైన పండుగ అని, ఎటువంటి కష్టమైన పరిస్థితులైనా తమకు అండగా ఉంటారని ఆశిస్తూ, రక్షగా ఉండాలని ప్రతి ఒక్క అక్కా చెల్లి వారి తుమ్ముడు లేదా అన్నయ్యకు రాఖీ కడుతారని అందరికి తెలియజేశారు. మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రత్యేకంగా పాఠశాలలో రాఖీలను తయారు చేశారు. ఈ రాఖీలను ఒకరికి ఒకరు కట్టుకొని నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అంటూ నినాదాలు చేస్తూ ఆనందంగా గడిపారు. ఉపా ధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## భగవతిలో రాఖీ పూర్ణిమ వేడుకలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని భగవతి పాఠశాలలో రక్షా బంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతీయ సాంప్రదాయాన్ని అనుసరించి దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి ప్రారంభించగా విద్యార్థులు అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకగా నిలిచిన పాటలను ఆలపించగా, రక్షా బంధన్ యొక్క ప్రాముఖ్యతను పలువురు విద్యార్థులు వివరించారు. ఉపాధ్యాయులు కూడా చాలా చక్కగా పండుగ ప్రాముఖ్తను వివరించారు. అనంతరం పాఠశాల హెడ్ గర్ల్ బేబీ ప్రణతి పాఠశాల చైర్మన్ బి.రమణారావుకి రాఖీని కట్టగా, పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులకు రాఖీ కట్టి పండుగ విశిష్టతను చాటారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు కూడా రక్షణు కట్టి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల బి.రమణారావు మాట్లాడుతూ.. రక్షా బంధన్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, చంద్రయాన్-3 విజయవంతంలో శాస్త్రవేత్తలు నిజమైన సైనికులుగా మారి మన దేశ ఉన్నతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని, విద్యార్థులు కూడా ఈ పండుగ సందర్భంగా దేశానికి రక్షగా నిలిచి, దేశం గర్వపడేలా చేయాలని వివరించారు.

## బిఈడీ, టీఆర్‌టి అభ్యర్థులపై లాఠీ చార్జ్ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- వారికి రాష్ట్రప్రభుత్వం బేషరతుగా క్షమాపణలు చెప్పాలి
- ఏఐఎస్బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం హైదరాబాద్ నగరంలో విద్యాశాఖ బోర్డు వద్ద వినతిపత్రం అందజేయడానికి వెళ్తున్న బిఈడి విద్యార్థులపై దాడి చేయడాన్ని ఏఐఎసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్‌రెడ్డి త్రీవంగా ఖండించారు. కరీంనగర్ నగరంలోని ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్బి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీని మరిచి ఖాళీగా ఉన్న 25 వేల పోస్టులు ఉంటే 5వేల పోస్టులను మాత్రమే భర్తీ చేసి ప్రభుత్వం విద్యార్దుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. వినతిపత్రానికి ఇవ్వడానికి వెళ్తున్న విద్యార్థులపై దాడి చేయడం సిగ్గు చేటని తెలిపారు. బేషరతుగా దాడి జరిగిన విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి విద్యార్థులు, యువత చేతిలో పతనం తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, నాయకులు రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీ, పదోన్నతలు షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి: టీఆర్‌టీఎఫ్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** ఉపాధ్యాయ బదిలీలపై హైకోర్టు స్టే ఎత్తివేసినందున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నందికొండ విద్యాసాగర్, చింతపల్లి అశోక్‌రావులు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ముఖ్యమంత్రి అసెంబ్లీలో హామీ ఇచ్చిన మేరకు పదివేల ఎల్‌ఎఫ్‌ఎల్‌హెచ్‌ఎం పోస్టులు, అప్గ్రేడెడ్ పండిట్, పీఈటీ పోస్టులకు సైతం ఈ షెడ్యూలులోనే ప్రమోషన్లు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు పెద్దపీట

### ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బుధవారం ఒక కోటి 33 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపడుతున్న ఓపెన్ షెడ్డు గోదాంకు,56 లక్షల నిధులతో నిర్మాణం చేపడుతున్న వ్యవసాయ కార్యాలయ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి స్థానిక ప్రజా ప్రతి నిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా ్లడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్య మంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నియోజవకర్గంలోని మార్కెట్లను అభివృద్ధి చేశామన్నారు. సబ్ మార్కెట్ గా ఉన్న కాల్వశ్రీరాంపూర్ మార్కెట్ యార్డ్‌ను పూర్తిస్థాయిలో ఏర్పాటుచేశామని అన్నారు. మార్కెట్ ఆవరణలో ఉన్న ప్రదేశాన్ని చదును చేసి రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్, పెద్దపల్లి కాల్వశ్రీరాంపూర్, జూలపల్లి మార్కెట్లతో పాటు సబ్ మార్కెట్లో ఉన్న పొత్కపల్లి,ఎలిగేడు ,మార్కెట్లను సైతం కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి చేసి రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. గత పాలకుల హయాంలో మార్కెట్ల వైపు కన్నెత్తి చూడలేదని వాటి అభివృద్ధి కోసం ఏనాడు పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృసి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరోసారి ఓటు వేసి స్థానిక రైతాంగం ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి,రైతు సమితి మండల కో ఆర్డినేటర్ నిదానపురం దేవయ్య,వైస్ ఎంపిపి జూకంటి శిరీష అనిల్,సర్పంచ్‌లు ఆడెపు శ్రీదేవి రాజు,బండ రవీందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్‌లు చదువు రామచంద్రారెడ్డి,గజవెల్లి పురుషోత్తం,మాజీ మార్కెట్ చైర్మన్ కొట్టే సుజాత రవీందర్,మార్కెట్ వైస్ చైర్మన్ బూసి సదాశివరెడ్డి,ఎంపిటిసి మాదాసు సువర్ణ చంద్రు, కో ఆప్షన్ ఇబ్రహీం,ఉపసర్పంచ్ కరుణాకర్ రావు,ఎంపిటిసిలు,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి నాయకులపై అగ్రకుల నాయకుల దౌర్జన్యాలు అపకపోతే రాజకీయ సమాధి చేస్తాము

ఎలిగేడు,ప్రభాతవార్త :

సూర్యాపేట బహుజన ముద్దబిడ్డ వట్టే జానయ్యాయాదవ్‌పై అక్రమ కేసులను పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి తన అగ్రకుల అహంకారంతోనే యాదవ బిడ్డ అయిన వట్టే జానయ్యపై రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వట్టే జానయ్యపై పెట్టిన కేసులను వాపస్ తీసుకొని అగ్రకుల అహంకారంతో విర్రవీగుతున్న మంత్రి జగదీస్ రెడ్డిని మంత్రివర్గం నుండి భార్తరఫ్ చేయాలని బహుజన్ సమాజ్‌పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షుడు మారం సతీష్‌యాదవ్ డిమాండ్‌చేశారు.బుధవారం ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బహుజన వాదాన్ని రాజకీయ చైతన్యాన్ని చూసి టిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి అగ్రకుల పార్టీలు రాజకీయంగా ఎదుగుతున్న బిసి ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ నాయకులపై రాజకీయ అణిచివేత కుట్రలకి అనుచిత వాక్యాలకి పాల్పడుతున్నారని అన్నారు. మిమ్ముల‌ను బహుజన సమాజం రాజకీయంగా సమాధి చేసే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. బహుజనుల రాజకీయ చైతన్యం ఓర్వలేక ఓటమి భయంతో పద్మశాలి బిడ్డ పెద్దపల్లి నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకరవ్గ ఇన్చార్జి దాసరి ఉషా పై కాంగ్రెస్ నాయకుడు చింతకుంట విజయరమణరావు అనే దొర అహంకారంతో తన అనుచరులతో సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో విమర్శలు చేపిస్తూ బహుజనులను రాజకీయంగా ఎదుర్కొలేక కుట్ర రాజకీయాలు చేస్తున్న విజయ రమణారావు,దొర పద్ధతి మార్చుకోవాలని తెలుగుదేశం పార్టీ నుండి ఎమ్మెల్యే గెలిసి ఊసరవెల్లిలా రంగులు మార్చు చరిత్ర కలిగిన విజయ రమణారావుకు వచ్చే ఎన్నికల్లో ఓట్లేసి గెలిపిస్తే కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌కు పార్టీ మారాడాని గ్యారంటీ లేదని ఇప్పటికే టిఆర్ఎస్ అధిష్టానంతోని లోపాయికారిక ఒప్పందంతో కాంగ్రెస్ టికెట్ మీద పోటీ చేస్తూ గెలిచిన తర్వాత బిఆర్ఎస్ లో చేరాలనే లోపాయి కారిక ఒప్పందం మీద బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు పరోక్షంగా పనిచేస్తున్నారని,ఇ ఒప్పందానికి బిఆర్ఎస్ లోని ఎమ్మెల్సీ మధ్యవర్తిత్వం వహించి ఎన్నికల ఒప్పందాన్ని కుదిరించినట్లు బహుజన వర్గాలు అనుమానిస్తున్నాయన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో బహుజన నాయకుల ఎదుగుదలను ఓర్వలేని టిఆర్ఎస్,కాంగ్రెస్ లలో



ఉన్న అగ్రకుల నాయకులు చీకటి ఒప్పందం చేసుకొని పార్టీలకు అతీతంగా బహుజనవాదాన్ని అణిచివేయాలని కుట్ర చేస్తున్న తీరును బహుజన వర్గాలు గమనిస్తున్నాయని కొంతమంది చంచాలను వెంటవేసుకొని మరి సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేపిస్తున్న అగ్రకుల రాజకీయ నాయకులు తీరు మార్చుకోకపోతే మీ రాజకీయ పునాదులు లేకుండా మెజార్టీ బహుజనులైన ఓట్లతోని బుద్ధిచెప్తామని హెచ్చరిస్తున్నాము ఈ సమావేశంలో నాయకులు పురేళ్ల నరేష్‌గౌడ్, ముత్యం రంజిత్ ముదిరాజ్,బుసరపు రాములుగౌడ్, రేచవేని తిరుపతియాదవ్,కర్మ చంద్రమౌళినేత,బొంగోని శ్రీనివాస్‌గౌడ్,కోడూరి ఓం ప్రకాస్‌నేత,పల్లె రాజేశంగౌడ్,ముత్యం రాజ్ కుమార్ ముదిరాజ్,జంగయ్యలు పాల్గొన్నారు.

# నామాపూర్ ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.





మీ పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ ఎలా ఉంది... ప్రాక్టికల్ తరగతులు నిర్వహించి సరైన విధంగా నేర్పిస్తున్నారా... అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ముందుగా ప్రిన్సిపాల్‌ను పాఠశాలలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మొత్తం 670 మంది విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్ అయ్యారని ప్రిన్సిపాల్ కలెక్టర్‌కు వివరించారు. గత సంవత్సరం వచ్చిన ఫలితాలపై ఆరా తీసిన కలెక్టర్, ఈ సంవత్సరం పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు బోధించాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కంప్యూటర్ ఛాంప్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు నిర్వహిస్తున్న తీరును జిల్లాకలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు ఏమేం నేర్చుకున్నారు అనే వివరాలను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మీరు ఏమేం నేర్చుకున్నారో ప్రాక్టికల్‌గా నాకు చూపించండి అని కలెక్టర్ అడగగా, విద్యార్థులు తాము ఇప్పటి వరకు నేర్చుకున్న విషయాల గురించి ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. బాగా చేస్తున్నారు మరింత నేర్చుకోండి అంటూ కలెక్టర్ విద్యార్థులను అభినందించారు. సరైన వసతులు ఉన్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థులను మరోమారు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, రాగి జావ క్రమం తప్పకుండా అందించాలని అన్నారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉంటున్నారని కలెక్టర్ ఆరా తీశారు. మెరుగైన వసతులు కల్పించాలని, మరమ్మత్తులు ఏమైనా ఉంటే సరి చేయించాలని అన్నారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అనే వివరాలను ఎఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ ఆరోగ్యంగానే ఉన్నారని, సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయని ఎఎన్ఎం కలెక్టర్‌కు వివరించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, అడిషనల్ డిఆర్‌డిఓ మదన్ మోహన్, తహశీల్దార్ గణేష్, తదితరులున్నారు.

హుజూరాబాద్ వార్త



# తహసీల్దార్ కార్యాలయమును తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.రెవిన్యూ కార్యాలయ సిబ్బంది పనితీరు,కార్యాలయంలో జరుగుతున్న పనుల వివరాలను తహసీల్దార్ జావేద్ పాసాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాల్ ప్రసాద్ మాట్లాడుతూ 59,58 ప్రభుత్వ అమలు చేసిన జీవో ప్రకారం ఈ మండలంలో జరుగుతున్న పనులు,ధరణి,ఇంటి స్థలాలు సంబంధించి వివరాలను సిబ్బందిని అడిగితే తెలుసుకున్నారు.రెవిన్యూ కార్యాలయంలోని పనులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తిచేయడం పట్ల తహసీల్దార్‌ను అడిషనల్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కొత్తగా వచ్చిన విఆర్ఏల వివరాలను అడిగారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జావేద్ భాష,ఆర్ఐ వైశాలి తహసీల్దార్ సిబ్బంది ఉన్నారు.

# పీఆర్సీ పెంపుపై చైర్మన్ రసమయికి కృతజ్ఞతలు తెలిపిన కళాకారులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సాంస్కృతిక సారథి కళాకారుల పిఆర్సి పెంపుపై కృషి చేసిన కళాకారుల చైర్మన్ రసమయి బాలకిషన్‌కు సిరిసిల్ల కళాకారులు ఎడమల శ్రీధర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం కళాకారుల చైర్మన్ రసమయి బాల కిషన్‌ను మర్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చి అర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచకొని 30 శాతం పిఆర్సి అందించడం అనందంగా ఉందని అన్నారు. అర్థికంగా కళాకారులకు వెసులుబాటు కల్పించి ప్రభుత్వ నిర్ణయం కళాకారులకు ఎంతో సంతోషం అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకునూరి దేవయ్య, శ్రీరాములు రామచంద్రం ఉన్నారు.

# నియోజక వర్గ ఆడబిడ్డలకు అండగా ఉంటా

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



నియోజక వర్గ ఆడబిడ్డలకు అండగా ఉంటానని రామ గుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చందర్‌కు అధిక సంఖ్యలో మహిళలు రాఖీ కట్టారు. విజయమ్మ ఫౌండేషన్ బాధ్యులు ఎడెల్లి శ్యాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యవతి, శ్రీదేవి, రెహానా, కవిత తదితరులున్నారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

**- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

ముత్తారం, ప్రభాతవార్త.



సిఎం కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్‌లో చేరుతున్నారని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తగరపు లింగయ్య, ఇనుముల సాగర్, ఇనుముల మహేందర్, ఇనుముల కరుణాకర్, సంగే రామక్రిష్ణ, సంగే పోసాలు, తగరపు వేణు ప్రసాద్, ఇనుముల స్వామి, ఇనుముల శివ బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు మంథనిలోని రాజగృహాలో వారికి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ బుధవారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. అంతేగాకుండా అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలుస్తుందని, వీటన్నింటికి ఆకర్షితులయ్యే కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో అధిక సంఖ్యలో చేరుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో మూడవసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, మంథనిలో ఈ సారి గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు.

# విద్యార్థులకు గోదావరిఖని టూటౌన్ పోలీసుల అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన హై స్కూల్‌లో గోదావరిఖని టూటౌన్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్, మహిళా చట్టాలపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, ఉమెన్ సేఫ్టీ, షీ టీమ్స్, హాక్ ఐ యాప్, అభయ యాప్‌ల యొక్క ఉపయోగం గురించి విద్యార్థులకు వివరించారు. మహిళల రక్షణ కోసం షీ టీంలు పని చేస్తున్నాయని, సమాజంలో నిత్యం మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, సైబర్ క్రైం నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి విద్యకు దగ్గర అయ్యి తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్‌పై, రోడ్డు సేఫ్టీలపై అవగాహన ఉండాలని, తల్లిదండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధించి పత్రాలను ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు. అనంతరం రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎస్ఐ భాస్కర్, పోలీసు సిబ్బంది అన్వర్, ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# అర్చకులకు రూ.10వేలకు జీతం పెంపుపై హర్షం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

దూప దీప నైవేథ్య పథకం అర్చకుల ఇబ్బందులను గుర్తించిన సిఎం కెసిఆర్ గౌరవ భృతిని 6 నుంచి 10వేలకు పెంచడం హర్షనీయమని సిఎం కెసిఆర్‌కు అర్చకుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, పది కాలాల పాటు అధికారంలో కొనసాగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా శ్రీ వైష్ణవ సేవా సంఘం అధ్యక్షులు కాందూరి వాసు, పెద్దపల్లి జిల్లా అర్చకులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ దళిత బంధు ఇవ్వాలి

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో దళితుల పక్షాన రాస్తారోకో**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య డిమాండ్ చేశారు. ముత్తారం మండల దళితుల పక్షాన కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య ఆధ్వర్యంలో నాయకులు ఎడవేన సంపత్ అధ్యక్షతన రాస్తారోకో రహదారిపై బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధును హుజూరాబాద్ తరహాలో మంథని నియోజక వర్గంలోని అర్హులైన దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని, కానీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ తన పార్టీ కార్యకర్తలకే దళిత బంధు ఇస్తున్నారని అన్నారు. ఇంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం దళితులలో చీలికలు లేకుండా దళితులందరికీ వేరే పార్టీలని బేధాభిప్రాయాలు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేస్తుందని అన్నారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని కేవలం ఇక్కడి బిఆర్ఎస్ కార్యకర్తలకే అందించడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా అర్హులైన దళితులందరికీ దళిత బంధు పథకాన్ని ఇవ్వాలని, లేకపోతే ప్రభుత్వానికి, స్థానిక జడ్పీ చచైర్మన్‌కు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని దళితుల పక్షాన హెచ్చరించారు.

# పత్తి, మిరప చేన్లను సందర్శించిన మండల వ్యవసాయాధికారి

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలో పత్తి, మిరప చేన్లను మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ బుధవారం సందర్శించారు. పత్తి, మిరపలో వచ్చే తెగుళ్ల గురించి రైతులకు ఈ సందర్భంగా ఆయన అవగాహన కల్పించారు. పత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు లీటర్ థయోమిథాక్సం ఒక లిటర్‌కు రెండు గ్రాములు, ఇమ్మిడాక్లోప్రిడ్ ఒక లీటర్ నీటిలో రెండు మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేయాలని సూచించారు. మిరప వడలు, తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటర్‌కు మూడు గ్రామాలు లేదా రేదోమిల్ ఎంజి పిచికారి చేయాలని సూచించారు. ఆయన వెంట రైతులు కుమార్, దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

# అంటరానితనం నిర్మూలనకు కృషి చేయాలి

**- తహశీల్దార్ శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.




గ్రామాల్లోని అంటరానితనం నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో బుధవారం సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవాన్ని) నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామంలో కుల మతాలు లేకుండా ప్రతీ ఒక్కరూ ఐకమత్యంగా ఉండాలని అన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా అంటరానితనం నిర్మూలనకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుమ్ము అంజయ్య, ఎంపిడిఓ రవీందర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవి, పంచాయతీ కార్యదర్శి సందీప్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



స్థానిక షిర్కే బస్టాండ్‌లో గల శ్రీవాణి ప్లే స్కూల్‌లో బిజెపి నాయకులు రక్షాబాంధన్ వేడుకలను బుధవారం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మన దేశ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక ఈ రక్షాబాంధన్ అని, నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్షా, మనిద్దరం దేశానికి రక్షా అనుకుంటూ ఒకరికొకరు రక్షాబాంధన్ ధరించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మూకిరి రాజు, ఆకుల శశి కుమార్, మారేపల్లి శ్రీనివాస్, ఐలవేని అనిల్ కుమార్, ఆకుల కుమార్ గౌడ్, తాండ్ర యుగేంధర్, ప్రిన్సిపాల్ మానస, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వారంలో పౌర హక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం సర్వారం గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళితులపై అత్యాచారాల నివారణ, అంటరాని తనం నిర్మూలన, రెండు గ్లాసు విధానం నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్, హెడ్ కానిస్టేబుల మధునయ్య, కానిస్టేబుల్ విజయ్, దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రక్షాబంధన్ వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు రమాదేవి, ఆసుపత్రి స్టాఫ్ సిబ్బంది, ఆసుపత్రిలోని వైద్యులకు పలువురికి రాఖీ కట్టి సోదరి సోదర భావాన్ని చాటి చెప్పారు. ఆసుపత్రిలో మగ శిశువులకు జన్మనిచ్చిన తల్లి తన కూతురుతో అప్పుడే పుట్టిన కొడుక్కి రాఖీ కట్టించింది. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ రమాదేవి మాట్లాడుతూ సోదరీ సోదర భావాన్ని చూపాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల రాజకీయానికే రోడ్డు విస్తరణ...100 రోజుల్లో విస్తరిస్తామని నాలుగేళ్లుగా నాన్చారు

**-నాలుగేళ్ల క్రితమే టీడిఆర్ సౌకర్యం ఎందుకు కల్పించలేదు**

**- టిడిఆర్ సౌకర్యానికి తాను వ్యతిరేకం కాదు**

**- విస్తరణ కోసం సిఎం ప్రత్యేక అభివృద్ధి నిధి నుండి రూ.50 కోట్లు ఎందుకు కేటాయించడం లేదు.**

**- మాస్టర్ ప్లాన్ కత్తి ఇంకా రైతుల మెడపై వేలాడుతోంది.**

**- కాంగ్రెస్ పాలనలోనే యావర్‌రోడ్డు 40 ఫీట్ల నుండి 60 ఫీట్లకు విస్తరించాం**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఓట్ల రాజకీయానికే రోడ్డు విస్తరణ జపం చేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ యావర్‌రోడ్డుపై ఆర్టీసి బస్సు వస్తే ఎదురుగా సైకిల్ కూడా వెళ్లలేని పరిస్థితుల్లో స్థానికులను ఒప్పించి,అందరి సహకారంతో యావర్‌రోడ్డును 40 ఫీట్ల నుండి 60 ఫీట్లకు విస్తరించామన్నారు.యావర్‌రోడ్డుపై ట్రాఫిక్‌ను మళ్లించేందుకు బైపాస్ రోడ్డు వేయడంతో సుమారు 25 శాతం ట్రాఫిక్ తగ్గిందన్నారు.నర్సింగాపూర్ బైపాస్ రోడ్డుతో పల్లెలన్ని వెలుగులోకి వచ్చాయని,ట్రాఫిక్ తగ్గిందన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా యావర్‌రోడ్డును 60 ఫీట్ల నుండి 100 ఫీట్లకు పెంచాలని ప్రభుత్వానికి నివేదిస్తే, నోటిఫికేషన్ జారీ చేసిందని, ప్రజల అభ్యంతరాలను సైతం తీసుకున్నామని గుర్తు చేశారు. 2017 జూన్ 30న పట్టణ,ప్రణాళిక అభివృద్ధి సంస్థ ప్రజల సౌకర్యార్థం ప్రజల అభ్యంతరాలను సైతం పక్కనపెట్టి యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. యావర్‌రోడ్డు విస్తరణ పనులకు అనుమతిని 10 నెలలు పెండింగ్‌లో పెట్టింది.అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ జగిత్యాల మున్సిపాలిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్పుడు సైతం యావర్ రోడ్డు విస్తరణ చేపట్టాలని కేటిఆర్ దృష్టికి తీసుకెళ్తే సానుకూలంగా స్పందించారని,మరో మారు నూకపల్లిలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు వచ్చినప్పుడు సైతం మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్తే సానుకూలంగా స్పందించినా,విస్తరణ పనులకు ఎటువంటి చొరవ చూపలేదన్నారు.నాలుగేళ్లుగా నానిచ్చి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టిడిఆర్ తెరపైకి తీసకువచ్చారని నాలుగేళ్ల క్రితమే టిడిఆర్ ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు.జగిత్యాల పట్టణ పరిసర గ్రామాలు నర్సింగాపూర్,మోతె, తిమ్మాపూర్,తిప్పన్నపేట,హస్నాబాద్,అంబారిపేట తదితర గ్రామాల్లోని కోట్లాది విలువైన భూముల్లో రిక్రియేషన్ జోన్,ఇండస్ట్రియల్ జోన్,సెమీ పబ్లిక్,పబ్లిక్ జోన్ ఏర్పాటుతో ఆంక్షలతో ఇల్లు కూడా నిర్మించుకునే అవకాశం లేకుండా, భూములు విలువలు తగ్గడంతో రైతులు ఆందోళనకు గురై ఉద్యమించడంతో చివరికి జీవో ఉపసంహరించారన్నారు.నాలుగు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో జగిత్యాల అభివృద్ధికి చేయాల్సినంత చేశామని,మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ జీవన్ అన్నారు.కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు బండ శంకర్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్, సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి, జగిత్యాల రూరల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేంధర్,శాకీర్,మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు నేహాల్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,బండారు స్వామి,మామిడిపెల్లి మహిపాల్,అతాహుల్లా,శివ పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## వీణాధరిలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



వీణాధరి ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ కు విద్యార్థినులు రాఖీలు కట్టి ఆ తర్వాత తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి సంప్రదాయాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రేమ ఆప్యాయత లకు తోతబుట్టువుల మద్య ఉన్న గాడమైన బందానికి ప్రత్యేకంగా హిందూ సంస్కృతిలో ఈ వేడుకకు విశిష్ట స్థానముందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మల్లేశం, ఆంజనేయులు, చంద్రశేఖర్, మహేందర్, మధుసూదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, సీమతబస్సు, సరిత, కవిత, దీపిక, సాహితి, అనూష, లావణ్య, సుప్రియ, సువర్ణ, లక్ష్మిమాల, తేజ, హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో ఉపసర్పంచ్ ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి అద్యక్షతన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఎంపిపి చిలుక రవీందర్ హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు సమాజంలో స్వేచ్చగా జీవించే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. అంటరానితనం ఆలయ ప్రవేశ నిషేదం, రెండు గ్లాసుల విదానం వంటి దురాచారాలు మంచిదికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ త్రిపాల్ సింగ్, ఎఎస్ఐ రాజయ్య, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, పంచాయితి కార్యదర్శి స్వరూప, కొండగట్టు డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు యుగేందర్, నాయకులు గాజంగి రాములు, కట్టెకొల లక్ష్మణ్, కడారి వెంకటేష్, గర్రెపల్లి సత్యనారాయణ, సుంకె దుర్గాప్రసాద్, లింగంపల్లి రవికుమార్, భక్తు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి లో రక్షాబంధన్ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్‌లో రక్షాబందన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడికి వచ్చే చిన్నారి పిల్లలు ఒకరికొకరు రాఖీలను కట్టుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి ఉపాధ్యాయురాలు బి.సరోజన మాట్లాడుతూ విద్యార్థులకు సాంప్రదాలయ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని తమ అంగన్‌వాడి లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా నగ్మా, విద్యార్థులు, తల్లులు, అభినయ శారద, రవళి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో రక్షాబందన్ వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



అన్నా చెల్లెళ్ల ఆత్మీయత అనుబంధాలకు రక్షాబంధన్ ప్రతీక అని విన్నర్స్ పాఠశాల కరస్పాండెంట్ పంజాల జగన్‌మోహన్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విన్నర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రక్షా బందన్ వేడుకలను విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రక్షాబందన్ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. కాగా గోపాల్‌రావుపేట గ్రామంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు రక్షాబందన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల, ప్రధానోపాధ్యాయులు గజ్జెల నర్సయ్య, మల్లారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి డిమాండ్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

విద్యా శాఖలో కీలకంగా ఉంటూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతూ పదేళ్లకు పైగా పనిచేస్తున్న రాష్ట్రంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి,బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ సమగ్ర శిక్ష జెఎసి ఆధ్వర్యంలో జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ముందు మూడు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరాహారదీక్షలు చేస్తుండగా బుధవారం శోభారాణి వారికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ వీరికి ఉద్యోగ భద్రత కల్పించి,10 లక్షల జీవిత భీమా,రూ.5 లక్షల ఆరోగ్యభీమా కల్పించాలన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని శోభారాణి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బర్ల నారాయణ,అనుమల్ల శ్రీనివాస్,కుడుకల రవీంధర్,రమేష్, అంజయ్య,రాజేంధర్, సురేష్, రాజబాబు,శ్యామ్‌సుందర్,రవి,అశ్విని,సుజాత,రాధ,లక్ష్మి,రాజరాని,జ్యోతి,అభిరామ్,రమేష్,రామ్,ఫారూఖ్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## అక్క తమ్ముడు అన్న చెల్లెల బాంధావ్యాన్ని తెలిపేది రాఖి పండగ

గంగాధర ప్రభాతవార్త:



సమాజంలో అన్న చెల్లెలు, అక్క తమ్ముళ్ల బాంధావ్యాన్ని గుర్తు చేసేది రాఖీ పండుగ అని నరేంద్ర విద్యాలయం హైస్కూల్ యాజమాన్యం గంగాధర రాజేశం అన్నారు. గంగాధర మండలం లక్ష్మిదేవిపల్లి గ్రామంలోని నరేంద్ర హైస్కూల్ లో విద్యార్థులు రాఖి పండుగ జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టుకుంటూ సోదరబావం పెంపొందించారు. సంతోషంతో ఆనందంగా స్వీట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థినీ, విద్యార్థి క్రమ శిక్షణతో కూడిన సోదరిబావం కలిగి ఉంటే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. విద్యార్థులు రాఖి ఆకృతిలో రంగు రంగుల దుస్తులతో కూర్చోవడం క్రమశిక్షణకు ప్రతికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా షారుఖ్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ముల్కనూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ షారుఖ్‌ను నియమిస్తున్నట్లు హుస్నాబాద్ నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలుపుతూ నియామకపు పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. షారుఖ్ మాట్లాడుతూ తన మీద ఉన్న నమ్మకంతో ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ జండా ఎగురవేసే విధంగా పనిచేస్తానని, తన నియామకానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సబ్సిడీ రుణాలు ఇప్పిస్తామని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

బ్యాంకులో సబ్సిడీ రుణాలు ఇప్పిస్తామని అమాయక ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 54 వేల నగదు, ఒక మొబైల్ ఫోన్, స్కూటీ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం అల్లాడి మోహన్ అనే వ్యక్తి సమాజంలో పెద్ద మనిషిలా చలామణి అవుతూ అమాయక ప్రజలకు అవసరం నిమిత్తం వారి వారి బ్యాంకుల వద్ద నుండి వ్యక్తిగత రుణాలు ఇప్పిస్తామని వారిని నమ్మించి వారి వద్ద కొంత మొత్తంలో డబ్బులు తీసుకొని వారిని మోసం చేయాలనే ఉద్దేశ్యంతో వారికి లోన్స్ ఇప్పించకుండా మోసం చేసేవాడు. ఈ క్రమంలో వివిధ చోట్ల తిరుగుతూ ప్రజలను నమ్మించి మోసం చేసే క్రమంలో వేములవాడ పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీసు ముందు టీ స్టాల్




నడుపుకుంటున్న ఆవునూరి సాగర్ అనే వ్యక్తిని నమ్మించి సాగర్‌కి ప్రైమ్ మినిస్టర్ జనరేషన్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం కింద 5 లక్షల రూపాయలు సబ్సిడీ కింద ఇప్పిసాతనని నమ్మించి అతని వద్ద నుండి ఏప్రిల్ 20, 2023న 70 వేలు తీసుకొని అక్కడి నుండి వెళ్లిపోయి అతనికి ఎలాంటి డబ్బులు ఇప్పించకపోగా, సాగర్ ఫోన్ చూసినప్పుడల్లా ఫోన్ లిఫ్ట్ చేయకుండా స్విచ్ ఆఫ్ పెట్టేవాడు. ఇదే విధంగా మోహన్ అనే నిందితుడు రాజన్న సిరిసిల్ల జిల్లా, జగిత్యాల జిల్లాలకు చెందిన పలువురు వద్ద సబ్సిడీ లోన్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకుని తన వ్యక్తిగత అవసరాలకు వాడుకోవడం జరిగిందని, సాగర్ ఫిర్యాదు మేరకు మధ్యాహ్నం సమయంలో తిప్పాపూర్ బస్టాండ్ ప్రాంతంలో మోహన్‌ను వేములవాడ టౌన్ సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా అట్టి నేరాలన్నీ ఒప్పుకోవడం జరిగిందన్నారు. మోహన్ వద్ద నుండి 54 వేలు నగదు, ఒక మొబైల్ ఫోన్, ఒక స్కూటీ స్వాధీనం చేసుకొని రిమాండ్ తరలించడం జరిగిందని తెలిపారు. మోసపూరిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అలాంటి వ్యక్తుల సమాచారం తెలిస్తే సంబంధిత పోలీసు వారికి సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

# వేములవాడ వార్త



## కరాటే పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన ఆక్స్‌ఫర్డ్ విద్యార్థి

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన కేలో ఇండియా కరాటే పోటీల్లో సిరిసిల్ల పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్న రూహి అనే విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, పిటి ప్రదీప్‌లు అభినందించారు.

# కేరళ మోడల్ స్కూల్‌లో ఘనంగా ఓనం వేడుకలు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలోని సాయినగర్, ఉప్పుగడ్డ వీధిలోని కేరళ మాడల్ స్కూల్‌లో ఓనం పండుగను పురస్కరించుకొని పాఠశాలలో ఓనం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు కేరళ సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సతీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఓనం పండుగ కేరళలో జాతి మత బేధం లేకుండా ఆచరించుకునే పండుగ అని, శ్రావణ మాసంలో శ్రవణ నక్షత్రానికి పదిరోజుల ముందస్తుగా హస్తా నక్షత్రం నుంచే పండుగ ఆచరణ ఆరంభమై శతభిషతో సమాప్తం అవుతుందని తెలిపారు. పిల్లలు రకరకాల రంగు రంగుల పూలు తెచ్చి పేడతో ఇంటి ముంగిలి అలికి, పూలను గుండ్రంగా అలంకరిస్తారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ



విద్యార్థులు, ఉపాధ్యాయినీ బృందం రంగురంగుల పూలతో ముగ్గులు వేసి జ్యోతులు వెలిగించి ప్రదర్శించిన కేరళ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని వివిధ పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ విశిష్టతను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గడప కిషోర్‌రావు, కొక్కు గోపాల్, నంది శివ, సుధాకర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు పిచికారీకి రైతుకు డ్రోన్ అందజేత

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

వ్యవసాయ పంటలకు పురుగుల మందు పిచికారీ చేసేందుకు గాను వేములవాడ మున్సిపల్ విలీన గ్రామానికి చెందిన రైతు మిట్టపల్లి భూపేందర్‌రెడ్డి అనే రైతుకి రూ.8,90,000 విలువ గల డ్రోన్ స్ప్రేయర్‌ను ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పొలానికి పురుగు మందును పిచికారీ చేసేందుకు మాన్యువల్, డ్రోన్ స్ప్రేయర్ ద్వారా కలిగే లాభనష్టాలను వివరించారు. నిమిషాల వ్యవధిలోనే మందును పిచికారీ చేయవచ్చన్నారు. 70



శాతం రసాయనం ఉపయోగించడం జరుగుతుందని, తక్కువ మానవశక్తి వినియోగం ఉంటుందని, పొలాలకే కాకుండా పెద్ద పెద్ద తోటలకు కూడా డ్రోన్ స్ప్రేయర్ ద్వారా తక్కువ సమయంలో పిచికారీ చేయవచ్చన్నారు.

## రాపెల్లి శ్రీధర్‌ను కలిసిన బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసింహారావు వేములవాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రాపెల్లి శ్రీధర్‌ను బుధవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహా రావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాపల్లి లావణ్య, నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామచంద్రం, గూడూరు మధు, ఆరెపల్లి సర్పంచ్ రాజు, రహీల్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి చల్లని చూపులు ప్రజలపై ఉండాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

పోచమ్మ తల్లి చల్లని చూపులు ప్రజలపై ఉండాలని 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ అమ్మవారిని వేడుకున్నారు. డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో పురాతన పోచమ్మ దేవాలయం ఆధునీకరణ కోసం బుధవారం డివిజన్ ప్రజలతో కలిసి పంబాల పూజారి తొగరి తిరుపతి బృందంతో శాస్త్రోక్తంగా పూజలు జరిపించి పోచమ్మ తల్లి విగ్రహాన్ని కదిలించి, బయటకు తీసుకు వచ్చారు. అమ్మవారిని తీయడానికి ముందు చేయాల్సిన పూజలు జరిపించి, అమ్మవారికి మేకను బలిచ్చారు. అమ్మవారి కృపాకటాక్షలు ఎల్లప్పుడూ తమ బస్తీవాసులపై ఉండాలని, ఆలయ పునఃనిర్మాణం జరిగిన తర్వాత మరింత వైభవంగా వేడుకలను జరిపిస్తామని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ పెద్దలు బంద కనకయ్య, పొన్నం సంపత్, గుడికందుల రవి, గాదం భాస్కర్, కోడం శ్రీను, బొమ్మ ప్రభాకర్, కందునూరి రామస్వామి, శకుంతల, దాసరి కొమురవ్వ గౌడ్, సరిత, మౌనిక, ఈగ కనకయ్య, డీలర్ తిరుపతి తదితరులున్నారు.



## క్రీడల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం

– రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.



క్రీడల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. ఫిజికల్ ఎడ్యూకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ చాప్టర్ కార్యదర్శి తగరపు శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రామగుండం ఎన్టీపీసీలోని దుర్గయ్య పల్లె ప్రభుత్వ పాఠశాలలో నేషనల్ స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు కేక్ కట్ చేశారు. వెయిట్ లిఫ్టింగ్, కబడ్డీ, కరాటే, యోగ, అథ్లెటిక్స్‌తోపాటు వివిధ క్రీడల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలోమెడల్స్ సాధించిన క్రీడాకారులను ముఖ్య అతిథి మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ సన్మానించారు. ప్రతీ ఒక్కరూ విద్యతోపాటు క్రీడల్లోరాణించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, కత్తెరమల్ల రమేష్, మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సురేష్, బోయపోతు రాము, ఫిట్ ఇండియా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు బాదె వెంకటేష్, క్రీడా ప్రతినిధులు శేఖర్, వడ్డెపల్లి నవీనా, షైనీతోపాటు బిఆర్ఎస్ నాయకులునజీమోద్దీన్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం

## - కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని వివిధ కులాలకు చెందిన వారికోసం కమ్యూనిటీ భవనాలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, బస్‌షెల్టర్లకు సిడిపి నుండి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు చిత్రపటానికి బుధవారం మంథనిలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి, శ్రీరాంనగర్ వద్ద బస్‌షెల్టర్లు, ఎరుకల గూడెంలోని హనుమాన్ దేవాలయం వద్ద కమ్యూనిటీ హాల్, మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్, పద్మశాలి సంఘం వినాయక మండపం వద్ద కమ్యూనిటీహాల్, నాయిబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీహాల్, విశ్వబ్రాహ్మణ సంఘం హనుమాన్ దేవాలయం వద్ద కమ్యూనిటీహాల్, శ్రీపాదకాలనిలోని గౌతమేశ్వర గోశాల వద్ద కమ్యూనిటీహాల్, బోయినిపేట గొల్లవాడలో కమ్యూనిటీహాల్, తెనుగుగూడెం వద్ద కమ్యూనిటీహాల్, బిసి కమ్యూనిటీహాల్, అంబేద్కర్ కమ్యూనిహాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయటంతో పాటు పోచమ్మవాడలో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబకు ఆయా వార్డుల ప్రజలు



కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అంబేడ్కర్ చౌరస్తాలో శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, పోలు శివ, జంజర్ల శేఖర్, రాంరాజశేఖర్, మద్దెల రాజయ్య, పార్వతి కిరణ్, ఎరుకల ప్రవీణ్, మంథని సురేశ్, జమీల్, అలీంతో పలువురు కాంగ్రెస్ నాయకులు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపైన ఆర్డీవోకు టిడిపి నాయకుల వినతిపత్రం

మంథని - ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వ హామీలు అమలు చేయటంలో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బుధవారం ఆర్డీవో హనుమనాయక్‌కు టిడిపి నియోజకవర్గం ఇంఛార్జీ మాదాడి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణానికి ఖాళీస్థలం ఉన్న పేదవారికి మానిఫెస్టోలో పెట్టిన విధంగా రూ 6లక్షలు ఇవ్వాలని అదేవిధంగా డబుల్‌బెడ్‌రూంలు ఇవ్వాలని దరఖాస్తు పెట్టుకున్న ప్రతి లబ్దిదారికి గృహలక్ష్మి పథకం అమలు చేయాలన్నారు. నిరుద్యోగభృతి రూ.3016 ఇవ్వాలలని నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని రైతులందరికి పంటభీమాను అమలు చేయాలని ధరణిలో ఉన్న లోపాలను సరిచేసి భూసమస్యలతో రైతులు ఇబ్బందులు పడకుండా సులభరతరం చేయాలని రైతులు పెట్టుకున్న ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదేవిధంగా అటవీప్రాంతంలో సాగుచేసుకున్న గిరిజనులందరికి పోడు పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. ధళితులకు 3ఎకరాల భూమిని పంపిణీ చేయాలని దళిత, గిరిజన, మమైనార్టీ, బిసి బందును పారదర్శకంగా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి మెండె రాజయ్య, మండలపార్టీ అధ్యక్షుడు మాదరవేన ఓదెలు, మహిళనాయకురాలు మెండె లక్ష్మి, నాయకులు మట్ట శంకర్, కంటిపూడి రామకృష్ణ, రాజ్‌మహ్మద్, మంథని సమ్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, కీర్తి సత్తయ్య, బడుగు మహేష్ తదతరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంతో పాటు మండలంలోని అడవిసోమన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం జడ్పీ చైర్మన్ పుట్ట మదు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని రాజగృహలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పుట్ట మదు వారికి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలు అదికారంలో ఉన్న వారు ఈ ప్రాంత ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని మళ్లీ ఓట్ల అడగటానికి వస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యకర్తను గౌరవించే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్బంగా అడవిసోమన్ పల్లి గ్రామానికి చెందిన సెగ్గెం సంతోష్, బండారి తిరుపతి, మంథనికి చెందిన పీక మల్లయ్య, ఖానాపూర్‌కు చెందిన మంథని



శంకర్, పోయిల తిరుపతి తో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలో పోతారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ముత్తారం ఎస్ఐ మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్‌పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళల రక్షణ, భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, అది మా బాధ్యతని భరోసా కల్పించారు. అనంతరం రాఖీ పండుగ సందర్భంగా పోలీసు అధికారులకు విద్యార్థినీలు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# స్వీట్లు పంచిన బిజెపి నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



ప్రధాని నరేంద్ర మోడీ రాఖీ పండుగ సందర్భంగా దేశంలోన సోదరీమణులకు గ్యాస్ ధర రూ.200 తగ్గించి బహుమతి ప్రకటించినందుకు బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ముత్తారం మండలంలో బిజెపి నాయకులు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ధర తగ్గించడం వల్ల సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి ఎల్పిజి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ 900 రూపాయలకే లభిస్తుందని, ఉజ్వల లబ్ధిదారులకు 700 రూపాయలకే లభిస్తుందని, కొత్తగా 75లక్షల ఉజ్వల కనెక్షన్లు ఇవ్వడం ద్వారా రూ.10.35 కోట్లకు పిఎంయువై లబ్ధిదారుల సంఖ్య చేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెయ్యల కుమార్, అమ్ము శ్రీనివాస్, కక్కెర్ల మహేష్ గౌడ్, లక్కి రెడ్డి, నారాయణ రెడ్డి, కట్ల సమ్మిరెడ్డి, అలువోజు మహేందర్ తదితరులున్నారు.




# ఫాస్టర్లకు వేతనాలు ఇవ్వాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

రాష్ట్రంలో హిందూ అర్చకులకు ముస్లిం ఇమామ్‌లకు ప్రభుత్వం వేతనాలు ఇస్తున్నట్లు క్రైస్తవ ఫాస్టర్లకు వేతనాలు ఇవ్వాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. మారుమూల ప్రాంతాల్లో చాలీ చాలని క్రైస్తవ విశ్వాసుల చందాలతో జీవనం సాగిస్తున్న ఫాస్టర్లకు వేతనాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సమాజంలో శాంతికోసం నిత్యం ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన భాద్యత ప్రభుత్వం పైన ఉందన్నారు. అదేవిధంగా చర్చిల నిర్మాణానికి చర్చికాంపౌండల నిర్మాణానికి క్రైస్తవుల సమాదుల స్థలాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వ వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# సైబర్ మోసాలు ఉమెన్ సేఫ్టీపై అవగాహన

మంథని - ప్రభాతవార్త




సైబర్ మోసలు ఉమెన్‌సేఫ్టీపైన స్థానిక బాలికల జడ్ హైస్కూల్‌లోని విద్యార్థినీలకు బుధువారం మంథని ఎస్సై కిరణ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మహిళల భధ్రత - పోలీసుల భాద్యత అనే అంశంపైన అవగాహన కల్పించారు. విద్యార్థినిలు ఆన్‌రైడ్ ఫోన్‌లు ఎక్కువగా ఉపయోగిస్తుంటారని సైబర్ మోసాలు జరిగే అవకాశాలు ఎక్కువా ఉంటాయని దీని విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. మహిళలు విద్యార్థినిల కోసం షీటీంలు ఉన్నాయని ఏవిధమైన ఇబ్బందులు సమస్యలు ఉన్నను షీటీంకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో దాసరి లక్ష్మితో పాటు రెండవ ఎస్సై రాణి ఉన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



11వ వేతన ఒప్పందపు 23 నెలల ఏరియర్స్ డబ్బులను చెలించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3 సిహెచ్‌పిలో సిఐటియు అనుబంధ సింగరేణికాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకన్న ఆధ్వర్యంలో కార్మికులతో నల్లబ్యాడ్జీలు ధరింపజేసి బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ వేతన ఒప్పందం 23 నెలల ఏరియర్స్ కోసం కార్మికులు ఎదురు చూస్తున్నారని, ఎన్నడూ లేని విధంగా 22వేల కోట్ల రూపాయలు లాభాలు గడించిన సింగరేణి యాజమాన్యం ఏరియర్స్‌ను ఎందుకు చెల్లించలేకపోతుందో సమాధానం చెప్పాలని, సెప్టెంబర్ 3వ తేదీన కోల్ ఇండియాలో 23 నెలల ఏరియర్స్ ఇవ్వడం జరుగుతుందని, దానికి అనుగుణంగా సింగరేణిలో కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, విజయ్, ఐలవేణి భూమయ్య, సిహెచ్.లక్ష్మినారాయణ, ఎ.రాములు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ కార్యవర్గం ఎన్నిక



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులుగా ఏనుగుల పర్శ రాములు, అలాగే కట్ట లింగంపేట గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షునిగా మిరుపాల కొమురయ్యను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి నియామక పత్రాన్ని కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భాణాల రవీందర్ రెడ్డి, జడ్పిటిసి నాగం కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతపంటి రామస్వామిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం కలిసి కట్టుగా పని చేసే కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పని చేయనున్నారు. నూతన కార్యవర్గ నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షునిగా, గ్రామ శాఖ అధ్యక్షుని నియామకానికి కృషి చేసిన డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్‌కు, కాంగ్రెస్ పార్టీకుటుంబ సభ్యులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పులి సత్యం, బొజ్జ మల్లేశం, అంజన్ రావు, ఆవారి రమేష్, ఎల్ల దశరథం, ఆవారి మనోహర్, ముద్దాల తిరుపతి, ఏనుగుల పర్శయ్య, మారుపాక పర్శ రాములు, కోరుట్ల చంద్రయ్య, తొత్తల నాగరాజు, మిరుపాల కుంటయ్య, లక్ష్మణ్, దేవరాజు, మోత్కుపల్లి మల్లయ్య, ఆదరవేణి రాములు, కోరుట్ల కిష్టయ్య, కొమురవెల్లి రవీందర్ రావు, మారుపాక రమేష్, జంగిలి ప్రసాద్, లక్ష్మిరాజం, మల్లారపు లక్ష్మణ్, జంగిలి లక్ష్మినర్సయ్య, పల్లికొండ నర్సయ్య, ఆదరవేణి దేవయ్య, తుమ్మ శ్రీనివాస్, మేకల ప్రవీణ్, గుడిపల్లి హరీష్, మారుపాక రాజు, కట్ల రాకేష్, మోత్కుపల్లి వేణు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## కస్తూర్బా పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో బుధవారం రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు చందుర్తి సిఐ కిరణ్ కుమార్‌కు, ఎస్ఐ అశోక్‌కు రాఖీలు కట్టారు. అలాగే నవత పాఠశాలలో కూడా రక్షా బంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిరగబడుదాం తరిమికొడుదాం పోస్టర్ ఆవిష్కరణ



**చందుర్తి, ప్రభాతవార్త.**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన తిరగబడదాం... తరిమికొడదాం అనే పోస్టర్‌ను చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జడ్పిటిసి నాగం కుమార్ ఆధ్వర్యంలోబుధవారం ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ఛార్జ్ షీట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు తోడు దొంగల మాదిరిగా ప్రజలకు అనేక రకాలుగా హామీలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సూచన మేరకు ఈ కరపత్రాలను గడప గడపకు చేరవేసే కార్యక్రమంలోభాగంగా ఇలాంటి కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల కోస పనిచేసే నాయకులకే పట్టం కట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు మ్యాకల గణేష్, పులి రేణుక, సత్యం, డిసిసి ప్రధాన కార్యదర్శి గొల్లే ప్రభాకర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు భాణాల రవీందర్ రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి రంజిత్, సోషల్ మీడియా నియోజకవర్గ కో ఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపురి బాలు, నాయకులు పోతరాజు రవి, ముద్దాల రాము, మహేందర్ రెడ్డి, ఊగిలే శ్రీనివాస్, కోమటి రెడ్డి నాగిరెడ్డి తదితరులున్నారు.

## ఎంఎంసి చైర్మన్‌గా అక్కరాజు నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన రజకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అక్కరాజు శ్రీనివాస్‌ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల రజక సోదరులు సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల రజక సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల సారథ్యంలో రజకులకు అత్యంత ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. పోతుగల్ మార్కెట్‌కమిటీలో రజక కులానికి చెందిన ఇద్దరికి అవకాశం కల్పించి చైర్మన్‌గా రజకుడైన అక్కరాజు శ్రీనివాస్‌ను నియమించడం పట్ల మండల రజక సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మిరిదొడ్డి యాదగిరి, మిరిదొడ్డి శేరయ్య, సుద్దాల దేవయ్య, కొల్లూరు శ్రీనివాస్, ఆకారం బాలచంద్రం, మండల రజక సోదరులు తదితరులున్నారు.

# పాటల సీడి ఆవిష్కరించిన పాతపల్లి ఎల్లయ్య యాదవ్



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సారును మూడవ సారి ముఖ్యమంత్రి చేయడమే ఏకైక లక్ష్యంగా ముందుకు పోవడానికి కంకణం కట్టుకున్నట్లు రామగుండం అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని లక్ష్మినగర్ రీగల్ షూప మార్ట్ వీరాంజనేయ హమాలీ సంఘం వద్ద బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, ఉద్యమ చరిత్ర ఎలక్షన్ పాటల సిడిని నిర్వహకులు ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, కేశోరాం సిమెంట్ కార్మిక సంఘం అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి, 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి వారి చేతుల మీదుగా పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పాతపల్లి ఎల్లయ్య వారి జీవిత చరిత్ర ఒక పాట సిడిలో అభిమానులకు సంఘటిత, అసంఘటిత కార్మికుల, కార్మిక పక్షపాతిగా నిరంతరం సేవలు నిర్వహిస్తూ ఎన్నో పోలీసు లాఠీ దెబ్బలను తిని, కార్మికుల సమస్యలను పరిష్కరించే గొప్ప నాయకుడు ఎల్లన్న, ఇలాంటి నాయకుడిని అభిమానుల ఆధ్వర్యంలో వారి జీవిత చరిత్రను ఒక సిడి పాట రూపకంగా సిడి నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఎల్లన్న రాబోయే కాలంలో కార్మికుల పట్ల నిరంతరం సేవలు నిర్వహిస్తారని వారు అన్నారు. కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు కొమ్ము కుమారస్వామి, ఒడిపల్లి మహేందర్, పొన్నం కిషన్, తనూరి శ్రీనివాస్, లక్ష్మణ్, రవి, మాధవేని రవి తదితరులున్నారు.

## గ్రామ పంచాయతీల భవనములకు నిధులు మంజూరుపై హర్షం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్‌రావుపేట గ్రామ పంచాయతీ భవనం కింద రూ.20 లక్షలు,నరసింహాపల్లి గ్రామపంచాయతీ భవనమునకు రూ.20 లక్ష రూపాయలు చొప్పున కేటాయించినందుకు సిఎం కెసిఆర్,మంత్రి కెటిఆర్,మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,ప్రణాళిక బోర్డు ఉపాధ్యాక్షులు వినోద్‌కుమార్,స్థానిక ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కి ఆ గ్రామాల సర్పంచులు పూనుగోటి కృష్ణారావు,చిగుర్ల తిరుపతి మంజూరు అయిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేవాలయాల్లో చోరీ



**ధర్మపురి,ప్రభాతవార్త :**

ధర్మపురి మండలం తిమ్మాపూర్,రాయపట్నం గ్రామాల్లో గల దేవాలయాల్లో మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాయపట్నం గ్రామంలోని మహాశివాలయంలో రాత్రి వేళలో దుండగులులోనికి ప్రవేశించి అమ్మవారి మంగళసూత్రాన్ని ఎత్తుకెళ్లారు. అలాగే దేవాలయంలోని హుండీని ఎత్తుకెళ్లి సమీప ప్రాంతంలో పగలగొట్టడానికి ప్రయత్నించగా అది పగలకపోవడంతో అక్కడే వదిలిపెట్టి వెళ్లిపోయారు. అలాగే తిమ్మాపూర్ గ్రామంలోని పెద్దమ్మ,పంచముఖి ఆలయంలోకి ప్రవేశించి పంచముఖి ఆలయంలో టెక్నాలజీకి సంబంధించిన వస్తువులను ఎత్తుకెళ్లగా పెద్దమ్మ ఆలయంలో అమ్మవారి ముక్కుపుడుకను దొంగిలించారు. ఇటీవల దుండగులు ధర్మపురి మండల కేంద్రంలో తాళం ఉన్న ఇండ్లను,టార్గెట్ చేస్తూ వరుస దొంగతనాలకు పాల్పడగా కొద్ది రోజుల నుండి దొంగతనాలు జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా మంగళవారం రాత్రి దేవాలయాల్లో చోరి జరగడంతో మరోసారి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ కార్యదర్శిగా అల్లేశ్వరి గణేష్ నియామకం


**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన అల్లేశ్వరి గణేష్‌ను బిఆర్ఎస్ పార్టీ చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ బుధవారం నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్,రాజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కపేట జలశాయానికి చెన్నమనేని రాజేశ్వరరావు నామకరణం

- దివంగత ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధుడు రాజేశ్వరరావు
- శత జయంతి పురష్కరించుకోని దక్కిన అరుదైనా గౌరవం
- నిర్ణయం తీసుకున్న సీఎం కేసీఆర్ - వెల్లువెత్తుతున్న హర్షాతిరేకాలు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్యాకేజీ-9 పరిధిలో గల మల్కపేట జలాశాయానికి ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సీనియర్ రాజకీయవెత్త మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వరరావు పేరును పెట్టాలనీ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. రాజేశ్వరరావు శత జయంతి ఉత్స వాలను పురస్కరించుకోని సీఎం కేసీఆర్ మల్కపేట రిజర్వాయర్‌కు ' చెన్నమనేని రాజేశ్వరరావు' అని పేరు పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన రాజేశ్వరరావు స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలంగాణ మొదటి తరం రాజీకయ వేత్తగా, నిరంతం ప్రజల కోసమే పోరాడిన గోప్ప నేత ఎదిగిన రాజేశ్వరావు. తెలంగాణ రైతాంగం కోసం ఆనాటి కాలంలోనే వరద కాల్వ కోసం ఎత్తిపోతల పథకాల కోసం పోరాడిన చరిత్రలో నిలిచిన మహానుభావుడు. సిరిసిల్ల-వేములవాడ ప్రాంతాల నుంచి అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా, పలు ధపాలు ఎమ్మెల్యేగా ఈ ప్రాంతాలకు సేవలందించిన నాయకుడిగా ప్రజల మన్ననలు పొందాడు. అదేవిధంగా ఈ ప్రాంత ప్రజలకు సాగు నీరు, తాగు నీరు కష్టాలను తీర్చడానికి ఎత్తిపోతల పథకం కోసం రాజేశ్వరరావు ఎన్నో పోరాటాలు చేసిన పోరాటయోధుడు. ప్రజాప్రతినిధిగా పని చేసిన ప్రాంత ప్రజలకు కాళేశ్వరం పథకంలో భాగంగా నిర్మించిన ప్యాకేజీ-9 ద్వారా సాగు నీరు అందుతున్నది. మిడ్ మానేరు (ఎస్ఆర్ఆర్) నుంచి ఎత్తిపోతల ద్వారా అప్పర్ మానేరు దాకా నీటి సరఫరా జరుగుతుంది. ఈ నేపథ్యంలో నాటి రాజేశ్వరరావు కృషిని గుర్తిస్తూ, వారిని గౌరవిస్తూ తెలంగాణ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది. మల్కపేట రిజర్వాయర్‌తో పాటు దాని పరిధిలోని ఎత్తిపోతల పథకానికి మొత్తంగా ప్యాకేజీ-9 కాల్వలకు, మిడ్ మానేర్ నుంచి అప్పర్ మానేరు దాకా రాజేశ్వరరావు పేరు పెట్టడం జరిగింది. చెన్నమనేని రాజేశ్వరరావు తనయుడు వేములవాడ నియోజవకర్గ ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు మాట్లాడుతూ మెట్టప్రాంతమైనా ఈ ప్రాంతానికి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా నీటి మళ్లిస్తేనే సాగు, తాగు నీరుకు కష్టాలు తొలుగుతాయని గట్టిగా నమ్మిన వ్యక్తి అన్నారు. తన పోరాట ఫలితమే మల్కపేట రిజర్వాయర్ ప్రాజెక్ట్ నిర్మాణం దానికి నిదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ ప్రాంత మనోభావాలను గుర్తించిన సీఎం కేసీఆర్ మల్కపేట రిజర్వాయర్‌కు తన తండ్రి నామకరణం చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపిలో చేరిన చెన్నమనేని వికాస్‌రావు దీప దంపతులు





**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ బిజెపి అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ సమక్షంలో డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు దీప దంపతులు బిజెపిలో చేరారు. జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, వేములవాడ కార్యకర్తలు, నాకులు, స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ బిజెపిలో వాజ్‌పేయి, అద్వానీ, మురళి, మనోహర్‌జోషి లాంటి పెద్దల ప్రభావం నాపై ఉందని, బిజెపిలో చాలామంది పెద్దలతో నాకు ఎప్పటి నుంచో పరిచయం ఉందని వారి సమక్షంలో బిజెపిలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మరింత సేవ చేసేందుకు బిజెపిలో చేరామన్నారు. రాబోయే రోజుల్లో నాకు అప్పగించే బాధ్యతలను మనస్ఫూర్తిగా నిర్వర్తిస్తామన్నారు.

## కులవృత్తులను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ధర్మపురి,ప్రభాతవార్త :** కులవృత్తులను ప్రోత్సహించడం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం కింద 100 శాతం సబ్సిడీపై అందిస్తున్న చేప పిల్లలను ధర్మపురి గోదావరి నదిలో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం చేప పిల్లలను 100 శాతం సబ్సిడిపై అందిస్తున్నామని, ప్రస్తుతం 80 వేల చేప పిల్లలను వదిలిపెడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చెరువులు, కుంటల అభివృద్ధి కోసం కృషి చేయడంతో ఒకవైపు రైతులు లబ్ధిపొందగా, మరోవైపు మత్స్య కార్మికులకు లాభం చేకూర్చుతుందని అన్నారు. అంతకుముందు మండలంలోని బుదేష్‌పల్లి గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ పునర్నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ, బారాస పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# షోకాజ్ నోటీసులకు భయపడం - సమ్మె విరమించం

- రెగ్యులరైజ్ చేసే వరకు శాంతియుత పోరాటం
- ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధురిమ వెల్లడి
- గోబ్యాక్ షోకాజ్ నోటీసులంటూ సెకండ్ ఎఎన్ఎంల ర్యాలీ
- జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి శ్రీధర్‌కు రాఖీ కట్టిన ఎఎన్ఎంలు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త:** ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని 15 రోజులుగా సమ్మె చేస్తున్న మాకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇచ్చారని వాటికి భయపడేది లేదని, రెగ్యులరైజ్ చేసేదాక సమ్మెను కొనసాగిస్తామని తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ హెచ్చరించారు. జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట జిల్లాలోని సెకండ్ ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ఎఐటియుసి అనుబంధ తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ నాయకత్వంలో జరుగుతున్న సమ్మె బుధవారం 15 వ రోజుకు చేరుకోగా ఎఎన్ఎంల దీక్షకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి సంఘీభావం తెలిపారు. షోకాజ్ నోటీసులకు భయపడకండని, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ మీకు అండగా ఉంటుందని, మీ న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యేదాక విరమించొద్దని ఐక్యంగా ఉండి పోరాటం చేస్తే ప్రభుత్వం దిగివస్తుందని శోభారాణి పేర్కొన్నారు. మధురిమ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు నాయకత్వం వహిస్తున్న కొందరు ఎఎన్ఎంల నాయకులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇచ్చిందని వాటికి భయపడమని, శాంతియుత పోరాటం చేస్తూనే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని మధురిమ హెచ్చరించారు. షోకాజ్ నోటీస్ గో బ్యాక్ అంటూ తహశీల్ చౌరస్తా నుండి ఎఎన్ఎంలు ర్యాలీగా కలెక్టరేట్‌కు వెళ్లి జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి పుప్పాల శ్రీధర్‌ను కలిసి షోకాజ్ నోటీసులు వెనక్కి తీసుకోవాలని కోరారు. అనంతరం శ్రీధర్‌కు మధురిమతో, నీరజ, ఇతర ఏఎన్ఎంలు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో నీరజ, పద్మ, సుప్రియ, ఎలిజబేత్, ఊర్మిల, శిరీష, మేరి, శారద, శిరీష, జయప్రద, ప్రశాంతి, రాజమణి, జమున, స్వరూప, చిలుకమ్మ, సుజాత, గణిత, సరోజ, పుష్ప, సౌజన్య, రమాదేవి, జ్యోతి, రజిత, విజయలక్ష్మి, రాధ, శైలజ, సునీత, అహల్య, లక్ష్మికాంత, సుగుణ, మహేశ్వరి, షాహిన్, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించిన కలెక్టర్

మొదటి పేజి తరువాయి...

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంస్థాగత ప్రసవాలు పెంచే విధంగా ఎఎన్ఎంలు కృషి చేయాలని, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న అత్యాధునిక సేవలపై అవగాహన కల్పించి, నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. పోతుగల్ పిహెచ్‌సి పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య 71శాతం ఉందని, మిషన్ 80లో భాగంగా లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. సాధారణ ప్రసావాలతో కలిగే దీర్ఘకాలిక లాభాల పట్ల అవగాహన కల్పిస్తూ సిజేరియన్లకు కట్టడి వేయాలని అన్నారు. గత నెలలో చీకోడ్, అవునూర్ ఆరోగ్య ఉప కేంద్రాల్లో ప్రభుత్వ ప్రసవాల శాతం తక్కువగా ఉందని, వచ్చే నెల నుంచి ఈ శాతం పెంచేలా కృసి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతక ముందు కలెక్టర్ పోతుగల్ గ్రామంలోని ప్రధాన రహదారి మధ్యలో చేపడుతున్న ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. స్వయంగా మొక్కను నాటారు. నాటిన అన్ని మొక్కలను క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. సమీక్షలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు, ఉప వైద్యాధికారులు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ రజిత, స్థానిక వైద్యాధికారి గీతాంజలి తదితరులున్నారు.



# మట్టి రోడ్లకు మహర్ధశ

-స్వరాష్ట్రంలో నగరాభివృద్ధికి పుష్కలంగా నిధులు

- రానున్న ఎన్నికల్లో గులాబీ జెండాకే పట్టం కట్టాలి -మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ ప్రభాతవార్త:** స్వరాష్ట్రంలో కరీంనగర్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయిస్తుందని, నగరంలోని లింక్ రోడ్లన్ని పూర్తి చేసుకున్నామని మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. బుధవారం నగరంలోని పాత బజార్ శివాలయం, కాపువాడ లింక్ రోడ్డు పనులను నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. దశాబ్ద కాలంలో గతంలో ఎన్నడూ లేని విదంగా కరీంనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే మళ్లీ గెలిచి అభివృద్ధిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రూ.2,500 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి చేసే పార్టీకే పట్టం కట్టాలని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ఏర్పాటు తర్వాత నుంచి నియోజకవర్గంలో ఊహించని రీతిలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి రానున్న ఎన్నికల్లో కరీంనగర్‌లో గులాబీ జెండా ఎగరాలని అన్నారు. దొంగ మాటలు చెప్పే వాళ్లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఓట్ల కోసం డ్రామాలడే వాళ్లకు అవకాశం ఇస్తే అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా నగరాన్ని రాష్ట్రంలోనే రెండో నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నేతి కుంట యాదయ్య, కోలమాలతి సంపత్‌రెడ్డి, మున్సిపల్ డిఈలు మసూద్ నాగమల్లేశ్వరరావు, ఏఈ వాణి తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు సిలిండెర్ ధర తగ్గించి డ్రామాలాడుతున్న మోడీ

- మల్యాల సుజిత్‌కుమార్

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త** నరేంద్ర మోడీ ప్రధానిగా మొదటిసారి గద్దెనెక్కే సమయానికి వంట గ్యాస్ సిలిండెర్ ధర సామాన్య ప్రజలకి రూ.300లకే లభించేదని, ఆనాడు ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు మండుతున్నా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా సబ్సిడీని భరిస్తూ ప్రజలపై పెను భారం పడకుండా జాగ్రత్త పడిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్‌కుమార్ గుర్తు చేశారు. అయితే తర్వాత కాలంలో ముడిచమురు ధరలు అనూహ్యంగా తగ్గుముఖం పట్టిన కూడా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెద్ద మొత్తంలో పెంచుతూ సబ్సిడీ ఫలాలు ప్రజలకు అందకుండా చేసిందని రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్ కూడా ఎలాంటి సబ్సిడిని ప్రకటించకుండా ప్రజలని దోచుకున్నారని సుజిత్‌కుమార్ తెలిపారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రూ.500లకే సిలిండర్ అని ప్రకటించాక, 5 రాష్ట్రాల ఎన్నికలు దగ్గర పడ్డాక మరి కొద్ది నెలల్లోనే కేంద్ర ప్రభుత్వ ఎన్నికలు ఉండడంతో మోడీ ప్రభుత్వం కేవలం రూ.రెండు వందల సిలిండర్‌కి తగ్గించి మరోసారి మాయ చేయడానికి సిద్ధమయ్యాడని అన్నారు. మోడీ వసూలు చేసిందని, లక్షల కోట్లు అయినప్పుడు తగ్గించేది కేవలం రెండు వందలేనా అని వాపోయారు.